వైఎస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

## సూపర్ సిక్స్ పథకాలతో చంద్రబాబు సంక్షేమ పాలన



ప్రొద్దుటూరు, మే 05, ప్రభాతవార్త: సూపర్ సిక్స్ పథకాలతో చంద్రబాబు సంక్షేమ పాలన అందిస్తారని రానున్న సార్వత్రిక ఎన్నికలలో టిడిపిని ఆదరించాలని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి నంద్యాల వరదరాజుల రెడ్డి, కడప పార్లమెంట్అభ్యర్థి చదిపిరాళ్ల భూపేష్ రెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు

## 6, 7వ తేదీల్లో అన్ని నియోజకవర్గాల్లో హోమ్ ఓటింగ్

జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు

### ఎన్నికల విధులలో ఉండి ఫారం - 12 సమర్పించలేకపోయిన వారికి మరో అవకాశం....

ఈనెల 7 మరియు 8 తారీకులలో
పోస్టల్ బ్యాలెట్ కు మరో అవకాశం....
....జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్ కిషోర్

## సంక్షేమం అందాలంటే మళ్ళీ జగనే రావాలి, ఎంపీ.వైయస్.అవినాష్‌రెడ్డి



మైదుకూరు మే 5, ప్రభాతవార్త : సంక్షేమ పథకాలు అందాలంటే మళ్ళీ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం రావాలని ఎంపి అవినాష్‌రెడ్డి అన్నారు.ఆదివారం మైదుకూరు నంద్యాల రోడ్డులో గల పెద్దమ్మ తల్లికి పూజ చేసి ఎమ్మెల్యే రఘురామిరడ్డితో కలసి 9,10 వార్డులలో ఇంటింటికి వెళ్లి ప్రతి ఒక్కరిని ఆప్యాయతగా పలకరించి జగన్ ఐదేళ్ల పాలనలో అందించిన సంక్షమ పాలన,సంక్షేమ పథకాల గురించి వివరించారు.ఈ సంధర్భంగా ఎంపీ మాట్లాడుతూ గత ఐదు సంవత్సరంలలో ముఖ్యమంత్రి వైయస్.జగన్మోహన్‌రెడ్డి ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ పథకాలు అందించి వారి ప్రగతికి ప్రతిరూపంగా నిలిచారని అన్నారు.ఈనెల 13వ తేదిన జరిగే సార్వత్రిక ఎన్నికలలోఎమ్మెల్యేగా శెట్టిపల్లె రఘురామిరెడ్డిని,ఎంపీనైన నాకు ఫ్యాను గుర్తుపై రెండు ఓట్లు వేసి గేలిపించి జగన్మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిగా చూడాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డు చైర్మెన్ శ్రీమన్నారాయణరెడ్డి,పట్టణ అధ్యక్షుడు లింగన్న,అట్లూరు సుబ్బారెడ్డి,వైస్.ఎంపిపి రఘురామిరెడ్డి,భూమిరెడ్డిసుబ్బరాయుడు,గుడిపాడు బాబు,మునిసిపల్ చైర్మెన్ మాచునూరు చంద్ర,డీలర్ రామచంద్ర,సుబ్బయ్య,రెడ్యం వెంకట సుబ్బారెడ్డి,కిరణ్మయి తదితర వైయస్సార్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గోన్నారు.

## జిల్లా అభివృద్ధి కోసం

# ఉమ్మడి అభ్యర్థులు గెలిపించాలి

**- పాపాల పెద్దిరెడ్డి కబందహస్తాల నుంచి విముక్తి - ప్రజాగళం అంగళ్ళు సభలో చంద్రబాబునాయుడు**





కురబలకోట, మే 5 ప్రభాతవార్త : జిల్లాలో అభివృద్ధి, సంక్షేమం జరగాలంటే ఉమ్మడి అభ్యర్థులను గెలిపించుకోవాల్సి న అవసరం ఎంతైనా ఉందని టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు అన్నారు. ఆదివారం అన్నమయ్య జిల్లా కురబలకోట మండలం అంగళ్ళు బస్టాండులో ప్రజాగళం ఎన్నికల ప్రచారసభలో ఆయన బిజెపి ఎంపి అభ్యర్థి నల్లారికిరణ్‌కుమార్‌రెడ్డి, నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి దాసరిపల్లె జయచంద్రారెడ్డితో కలసి ప్రసంగించారు. ఈ సందర్భంగా చంద్రబాబునాయుడు మాట్లాడుతూ రాష్ట్రంలో అందరికి భయాందోళనలు కలిగించే భూ చట్టాన్ని రద్దు చేస్తానని భరోసా ఇచ్చారు. రాష్ట్ర ప్రజలు ఎంతో నమ్మకంతో ఒక్క అవకాశం ఇస్తే నియంతలా వ్యవహరించి ప్రజాస్వామ్యాన్ని అపహాసం చేశావని జగన్‌పై నిప్పులు చెరిగారు. రాష్ట్రాన్ని మద్యం, ఎర్రచందనం, గంజాయి, మైనింగ్ తదితర వనాలను దోచుకొని జిల్లా మంత్రి పెద్దిరెడ్డి, ముఖ్యమంత్రి జగన్ వాటాలు పంచుకొన్నారని ఆరోపించారు. తంబళ్లపల్లె నియోజకవర్గంలో భూకబ్జాలు, ఇసుక అక్రమ రవాణా వైసిపి మూకల అల్లర్లు, దౌర్జన్యాలతో జరగనున్న ఈ ఎన్నికల్లో ప్రజలను భయాబ్రాంతులకు గురిచేసి ఓటుహక్కుకు ప్రజలను దూరం చేయాలన్న వైసిపి కుతంత్రాలకు ఈసి ప్రతి పోలింగ్ బూతుల్లో వెబ్‌కాస్టింగ్ ఏర్పాటు చేస్తుందని తెలిపారు. కడప జిల్లాలోని గండికోట నుంచి హంద్రీనీవాకు సమాంతర కాలువ పని కాంట్రాక్టు కోసం పేదల భూములు లాక్కొన్నారని ఆక్షేపణ కోసం అంగళ్ళుకు వస్తే నాపై దాడికి పాల్పడి 600మంది కార్యకర్తలపై తప్పుడు కేసులు బనాయించారని తెలిపారు. తాను పదే పదే అంగళ్ళుకు వస్తానని అడ్డు వస్తే సైకిల్‌తో తొక్కిస్తానని స్పష్టం చేశారు. వైసిపి కబంద హస్తాల్లో బలిపశువులు కావద్దని వారిని తరిమికొట్టే సమయం ఆసన్నమైందని

## ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌పై చంద్రబాబు దుష్ప్రచారం

**- రైతుల భూమికి జగన్ ప్రభుత్వం భద్రత**
**- ఉప ముఖ్యమంత్రి అంజాద్ బాషా**





కడప కార్పొరేషన్, మే 5, ప్రభాతవార్త: టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు అవగాహన రాహిత్యంతో ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌పై అబద్దాలు వల్లించడం సిగ్గు చేటు. జగన్ ప్రభుత్వం భూములు లాక్కుంటుందంటూ దుష్ప్రచారం చేయడం ఆయన దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమని ఉప ముఖ్యమంత్రి అంజాద్‌బాషా అన్నారు. పేదలకు భూములు ఇచ్చేది జగన్ ప్రభుత్వం అయితే లాక్కునేది చంద్రబాబు అనే విషయం అందరికీ తెలుసన్నారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌తో రైతులు ఎవరి చుట్టూ తిరగాల్సిన పని ఉండదన్నారు. భూ తగాదాలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు వందేళ్ల తరువాత భూములు రీ సర్వే చేపట్టడం జరిగిందన్నారు. రైతుల భూములు భద్రతకు ప్రభుత్వం బాధ్యత వహిస్తుందని అంజాద్‌బాషా అభయం ఇచ్చారు. కేంద్రం తీసుకొచ్చిన ఈ చట్టంపై బీజేపీని చంద్రబాబు ఎందుకు ప్రశ్నించడం లేదన్నారు. వైకాపా ఇన్‌ఛార్జి రాజశేఖర్‌రెడ్డి కార్పొరేటర్ బాలస్వామిరెడ్డిల ఆధ్వర్యంలో ఉదయం సాయంత్రం 50, 40 డివిజన్లలోని ఖాదర్‌ఖాన్ కొట్టాలు, బుడ్డాయపల్లె, పాలెంపల్లె, మరియాపురం, ఎస్బీఐ కాలనీ తదితర ప్రాంతాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రతి ఒక్కరిని పలకరించి వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేసి మళ్లీ సీఎంగా జగన్‌ను గెలిపించుకోవాలన్నారు. సీఎం జగన్ భూములు ఇచ్చేవాడే కానీ లాక్కునే వాడు కాదని తెలిపారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ అంటే భూముల మీద సంపూర్ణ హక్కు ఎల్లవేళలా రైతులకు ఉండేటట్లు చేయడమే అని స్పష్టం చేశారు. నవరత్నాలు ప్లస్‌లో పొందుపరిచామన్నారు. నవరత్నాలు అమలులో ఉన్న సంక్షేమ పథకాలను అమలు చేస్తూ వాటి లబ్ధి మొత్తాన్ని పెంచుతామన్నారు. ఈ కార్యక్రమంలో టీటీడీ బోర్డు సభ్యులు మాసీమ బాబు, కార్పొరేటర్లు రాజశేఖర్‌రెడ్డి, బాలస్వామిరెడ్డి, సుబ్బారెడ్డి, కాంట్రాక్టర్లు రమణ, రాజా, వైకాపా నాయకులు మనోజ్‌కుమార్, గోపాలకృష్ణ, రామ్మోహన్‌రెడ్డి, జైచంద్రారెడ్డి, మునిశేఖర్‌రెడ్డి, బాలకృష్ణారెడ్డి, సిందే రవిచంద్రరావు, ఏ1 అంబులెన్స్ నాగరాజు, సుభాన్ బాషా, నారాయణమ్మ, తెలుగు పులి వెంకట సుబ్బమ్మ, నారాయణమ్మ, రాజేశ్వరి, విజయకుమారి, కృష్ణవేణి, చైతల్య, సునీత, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వంలో జరిగిన మేలును ఇంటింటా వివరించాలి

**- ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి**



సంబేపల్లె, మే 5, ప్రభాతవార్త: జగనన్న ప్రభుత్వంలో జరిగిన మేలును ఇంటింటా వివరించాలని వైసీపీ నాయకులు, కార్యకర్తలకు ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి సూచించారు. ఆదివారం సంబేపల్లె మండలం ప్రకాష్‌నగర్ కాలనీ, చెంచురెడ్డిగారిపల్లెలోని సతీష్‌రెడ్డి నివాసంలో జరిగిన వైసీపీ కార్యకర్తలు, నాయకుల సమావేశంలో డీసీఎంఎస్ మాజీ ఛైర్మన్ ఆవుల విష్ణువర్ధన్‌రెడ్డి,మాజీ జడ్పీటీసీ ఉపేంద్రారెడ్డి, మండల కన్వీనర్ ఉదయ్‌కుమార్‌రెడ్డి, మాజీ ఎంపీపీ రెడ్డన్న, గొర్ల రమేష్‌రెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ వెంకటరామిరెడ్డి, ఆవుల మల్లికార్జునరెడ్డి తదితరులతో కలిసి శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వీవీ ప్రతాప్‌రెడ్డి, మండల వ్యవసాయ సలహా సంఘం అధ్యక్షుడు వాసుదేవరెడ్డి, సరనపంచులు, ఎంపీటీసీలు, వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అబద్దాలు చెప్పే జగన్మోహన్ రెడ్డిని ఉద్యోగస్తులు ఇంటికి పంపిస్తున్నారు



లక్కిరెడ్డిపల్లె,మే 05,ప్రభాతవార్త: 2019 ఎన్నికల ముందు పాదయాత్రలో తన అధికారం కోసం ఎన్నో అబద్దాలు చెప్పి అధికారంలోకి వచ్చిన జగన్మోహన్ రెడ్డి అదే ఉద్యోగస్తులు నేడు బ్యాలెట్ పత్రం ద్వారా జగన్మోహన్ రెడ్డి ఇంటికి పంపిస్తున్నారని రాయిచోటి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అసెంబ్లీ అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు.ఆదివారం తెల్లవారుజామునపల్లి మండలంలోని రాజుపల్లి గొల్లపల్లి గ్రామాలలో ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించి 20 కుటుంబాలను వైసీపీ నుంచి టిడిపిలోకి రాముడు సమక్షింలో చేరారు.కర్పూర హారతులు గజమాలతో సన్మానం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికార అహంకారంతో కోసం ఎన్నో అబద్దాలాడి అధికారులకు వచ్చాడని ఈ అబద్దాలే ఆయనను ఇంటికి పంపిస్తున్నాయని ఆయన అన్నారు.రాష్ట్రంలో ఎన్నో అరాచకాలు అన్యాయాలు అక్రమాలు దోపిడీలు భూకబ్జాలు దౌర్జన్యాలు నిర్వహించే పేదవారి కడుపులో కొట్టిన ఘనత జగన్మోహన్ రెడ్డి గారు అన్నారు.ఈ సార్వత్రిక ఎన్నికల్లో కచ్చితంగా తెలుగుదేశం పార్టీ 160 స్థానాలు సాధించి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అవుతాడని మళ్లీ ఆంధ్రప్రదేశ్‌కు స్వర్ణాంధ్ర పరిపాలన వస్తుందని ఆయన అన్నారు.రాయచోటి నియోజకవర్గంలో 15 ఏళ్ల పాటు పరిపాలించిన ఎమ్మెల్యే గడుకోట శ్రీకాంత్ రెడ్డి ఇక ఇంటికి వెళ్లే పరిస్థితి ఆసన్నమైనది ప్రజలంతా తెలుగుదేశం వైపు ఉన్నారని రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ విజయ దుందుభి మోగిస్తుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు కాంట్రాక్టు వెంకట్రామరాజు ఆంజనేయులు చెల్లు వంశీయులు రామచంద్ర శ్రీనివాసులు శ్రీదర్ బాబు ఎలా పడ్డ వెంకటరమణ కనపడ్డ చిన్న మామ సరోజ ఆచారి లు జయన్న వెంకటరమణ బిజెపి జనసేన తెలుగదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యుత్‌ఘాతంతో రైతు మృతి



ఖాజీపేట, మే 05, ప్రభాతవార్త: విద్యుత్‌ఘాతంతో రైతు మృతి చెందిన సంఘటన ఖాజీపేట మండల పరిధిలోని సిద్ధాంతపురం గ్రామంలో ఆదివారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోనిసిద్ధా ంతిపురం గ్రామానికి చెందిన రైతు కందుల రామిరెడ్డి తన వ్యవసాయ భూమిలో బోరు మోటారును ఆన్ చేయడానికి వెల్లి మృత్యువాత పడ్డాడు. కుటుంబ సభ్యులు గమనించి ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లువైద్యులు తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసి పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని రిమ్స్‌కు తరలించారు.

## కడప, అన్నమయ్య జిల్లాల్లో జోరుగా పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్..

### మైదుకూరులో అత్యధికంగా 96.80 రాజంపేటలో 89.59 శాతం పోలింగ్



రాజంపేట అర్బన్ మే5 ప్రభాతవార్త కడప అన్నమయ్య జిల్లాలలో ఎన్నికల విధుల్లో పాల్గొంటున్న ఉద్యోగులకు నిర్వహించిన పోస్టల్ బ్యాలెట్ జోరుగా సాగింది. ఉద్యోగులు మొదటి రోజే అధికంగా పోలింగ్లో పాల్గొన్నారు. కడప జిల్లాలోని మైదుకూరు నియోజకవర్గం లో 96.80 శాతం పోలింగ్ నమోదయింది. అన్నమయ్య జిల్లాలో అత్యధికంగా రాజంపేట నియోజకవర్గం లో 89.59 శాతం ఓట్లు పోలయ్యాయి. మొత్తానికి రెండు జిల్లాలలో ఉద్యోగులు మండుటెండర్లో కూడా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. బద్వేల్ నియోజకవర్గం లో2004 ఓట్లకు 1113, కడపలో3209 ఓట్లకు కాను 2700, పులివెందుల నియోజవర్గంలో1835 ఓట్లకు 1608, కమలాపురంలో1290 ఓట్లకు1010, జమ్మలమడుగులో1658 ఓట్లకు1503, పొద్దుటూరులో 2298 ఓట్లకు2168, మైదుకూరులో 1342 ఓట్లకు 1299 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. అలాగే అన్నమయ్య జిల్లాలో రాజంపేట నియోజకవర్గంలో1547 ఓట్లకు గాను1386, రైల్వే కోడూరులో1114 ఓట్లకు899, రాయచోటిలో 2250 ఓట్లకు 1894, తంబళ్లపల్లెలో 1504 ఓట్లకు998, పీలేరులో2434 ఓట్లకు1702, మదనపల్లెలో 2352 ఓట్లకు గాను1906 వినియోగించుకున్నారు మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. రెండు జిల్లాలలో కలెక్టర్లు అభిషిక్ష్ కిషోర్, విజయ రామరాజులు స్వయంగా పోలింగ్ పర్యవేక్షించారు.

## అందరికీ మేలు చేశాం.. మరోమారు జగన్‌ను ఆదరించండి

**- చిట్వేలి రోడ్‌షోలో ఎంపీ మిథున్‌రెడ్డి**



రైల్వే కోడూరు /చిట్వేలి, మే 5, ప్రభాతవార్త: సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన విదంగా అన్ని వర్గాల వారికి అర్హులందరికీ సంక్షేమాన్ని అందించి మేలు చేశామని మరోసారి వైసీపీని ఆదరించాలని ఎంపీ మిథున్‌రెడ్డి ప్రజలను కోరారు. ఆదివారం చిట్వేలిలో ఎమ్మెల్యే కొరముట్లతో కలిసి కన్వీనర్ చెవ్వు శ్రీనివాసులరెడ్డి ఆధ్వర్యంలో నాయకకులు కార్యకర్తలు, అభిమానుల మధ్య భారీ రోడ్‌షో నిర్వహించారు. ప్రజలందరికి అభివాదం చేస్తూ రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేసి మళ్లీ జగన్‌ను సీఎంగా గెలిపించుకోవాలని ప్రజలను కోరారు. కూటమి మాటలు నమ్మి మోసపోవద్దని వైకాపా చేసిన అభివృద్ధిని వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైసీపీ సీనియర్ నాయకులు పాటూరు శ్రీనివాసులురెడ్డి,ఎల్వీ మోహన్‌రెడ్డి, చౌడవరం భాస్కర్‌రెడ్డి, చౌడవరం ఉమామహేశ్వర్‌రెడ్డి, మల్లిశెట్టి వెంకటరమణ, చిన్నా రాయల్, సర్పంచ్ బాలు, వేణుగోపాల్‌రెడ్డి, రవీంద్రారెడ్డి, కనకరాజు, కిశోర్, భాస్కర్‌రెడ్డి, మేకా జయరాంరెడ్డి, నవీన్, హజరత్, సుధాకర్ రాజు, ఉపసర్పంచ్ శివ సాయి, లింగం లక్ష్మీకర్, రాముడు, సచివాలయ కన్వీనర్లు, ఎంపీటీసీలు, సర్పంచులు, నాయకులు, కార్యకర్తలు అభిమానులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

### మనసున్న మహారాజులుక్షత్రియులు,:ఎంపీ, ఎమ్మెల్యే

రైల్వే కోడూరు లోని రాజ్ కన్వెన్షన్ హాల్ నందు నియోజకవర్గంలోని క్షత్రియులు మనసున్న మహానుభావులని మొదటి నుండి తాను అల్లూరి సీతారామరాజు వీర అభిమానిని ఎంపీ పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి అన్నారు. ఆదివారం రైల్వేకోడూరు నియోజకవర్గంలోని క్షత్రియుల ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. దేశంలో న్యాయకత్వం అంటే క్షత్రియులదేనని ఆయన అన్నారు. పశ్చిమగోదావరి తూర్పుగోదావరి జిల్లాల్లో రెండు లక్షలు జనాభాలో అందులో 500 మంది క్షత్రియులు మాత్రమే ఉంటారని ఆ వర్గానికి ఎమ్మెల్యే టికెట్ ఇవ్వగా లక్షలాదిమంది ఉన్న గెలిచేది క్షత్రియ ఎమ్మెల్యే అని ఆయన అన్నారు. జనరల్ నియోజకవర్గమని ఈ సారి వారికి ఎమ్మెల్యే టికెట్ కూడా వచ్చేటట్లు తన వంతు కృషిచేసి ఇప్పించడం జరుగుతుందని వారు క్షత్రియలకు హామీ ఇచ్చారు. ముఖ్యంగా రైల్వే కోడూరు నియోజకవర్గంలో క్షత్రియులు ఒకే మాటపై ఉండి రానున్న ఎన్నికలలో తప్పక ఎమ్మెల్యేగా కోరముట్ల శ్రీనివాసులను, ఎంపీగా తనను ఆశీర్వదించాలని ఆయన వారిని కోరారు. రైల్వేకోడూరు నియోజకవర్గంలో క్షత్రియల కోసం తాను సొంత నిధులతో భారీ అల్లూరి సీతారామరాజు విగ్రహాన్ని నిర్మిస్తానని ఆయన అభయం ఇచ్చారు.అదే విధంగా ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు మాట్లాడు తూ నియోజకవర్గంలో భూధందాలు అన్యాయమైన పనులు తాను చేయలేదని మనసున్న క్షత్రియులు తనకు మద్దతు ఇవ్వాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సూరప రాజు శివరామరాజు, రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ ముప్పాల హేమన వర్మ, కే జి ఎఫ్ సినిమా విలన్ గరుడ, మార్కెట్ కమిటీ చైర్మన్ ముద్దలూరు సుబ్బరామరాజు, చంద్రరాజు, దినకర్ రాజు, లౌడి సిద్దేశ్వర రాజు,పందేటి జనార్దన్ రాజు, సుబ్బరాజు, తో పాటు వైసీపీ నాయకురాలు వడ్డీ అన్నపూర్ణ సునీల్, గునిశెట్టి రమేష్, ముజీబ్, కోడూరు మస్తాన్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఎంపీ మిథున్ రెడ్డిని, ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు ను ఘనంగా సన్మానించారు.



## రైతులను,యువతను మోసం చేసిన జగన్ -వరద

రాజుపాళెం.మే5,ప్రభాతవార్త.



రాజోలి రిజర్వాయర్ అన్నాడు రైతులను మోసంచేశాడు,కడప ఉక్కు ఫ్యాక్టరీ అంటూ యువతకు అన్యాం చేసిన జగన్‌కు ఓటుఅడిగే హక్కు లేదని మాజీ ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి అన్నారు.మండల పరిధిలోని కొర్రపాడు గ్రామంలో ఆదివారం టిడిపి ఎన్నికల ప్రచారంను డి.రామచంద్రారెడ్డి ఆద్వర్యంలో నిర్వహించారు.ఈకార్యక్రమంలో కడప ఎంపి టిడిపి అభ్యర్థి భూపేష్‌రెడ్డి,ప్రొద్దుటూరు ఎమ్మెల్యే అభ్యర్థి నంద్యాల వరదరాజులరెడ్డి పాలో న్నారు.వారికి ఘజమాలతోఘనస్వాగతం పలికారు నాయకులు కార్యకర్తలు.ప్రదాన కూడలి అయిన బస్టాండు సెంటర్లో నిర్వహించిన బహిరంగసమావేశంలో వరదరాజులరెడ్డి మాట్లాడుతూ జగన్ కు ఓటు వేయరాదని ఆయన సొంత చెల్లెలే చెప్పుతున్నదంటే ఆయన ను ప్రజలు ఎలా నమ్మాలని ప్రశ్నించారు.ఎమ్మెల్యేగా రాచమల్లును ప్రజలు గెలిపిస్తే ఆయన చేసిన అభివృద్ధి ఎమిటని,సొంతంగా బాగాఅభివృద్ధి చెందాడని ఎద్దేవా చేశారు.శెనగ రైతులను మోసగించాడని ఆయన రైతులను ఎలా ఓట్లు అడుగుతాడని ఆయనను మండలంలోని పల్లెల నాయకులు ఏవిధంగా బలపరుస్తారని ప్రశ్నించారు.బాగా ఆలోచించి ఎవరి హయామంలో అభివృద్ధి జరిగిందో వారికే ఓటు వేయాలని,ప్రజలే నాకు టిడిపి టికెట్ ఇప్పించారని వారే నన్ను గెలిపించి తీరుతారని అన్నారు.చంద్రబాబు పాలన మనకు ఇప్పుడు చాలా అవసరమని సైకిల్ గుర్తుకు ఓటేసి ఎంపిగా భూపేష్‌రెడ్డిని,ఎమ్మెల్యేగా నన్ను గెలిపించాలని తెలిపారు.భూపేష్‌రెడ్డి మాట్లాడుతూ ఒకరేమో తన కేసులను నుండి బయటపడాలని, మరొకరేమో తనకు ఆసి లో వాటాసక్రమంగా ఇవ్వలేదని ఎంపిగా పోటి చేస్తున్నారని వారి స్వంత లాభాలకోసమే అన్నారు.జిల్లా అభివృద్ధి టిడిపి తోనే సాధ్యమని చంద్రబాబు మంచి దిశానిర్దేశాలు కల్గిన నాయకుడు కనుక అందరు సైకిల్‌కు ఓటేయాలని కోరారు.రామచంద్రారెడ్డి మాట్లాడుతూ గ్రామంలోని త్రాగునీటి సమస్య తీరాలంటే పెద్దాయనతోనే సాధ్యమన్నారు.ఈకార్యక్రమంలో మహేశ్వరరెడ్డి,ఇ.వి.సుధాకరరెడ్డి, చల్లారాజగోపాల్,శివచంద్రారెడ్డి,పురుషోత్తంరెడ్డి,సుధాకరరెడ్డి,దివాకరరెడ్డి,మండల పరిధిలోని టిడిపి నాయకులు తదితరులు పాల్గోన్నారు.

## ఎన్నికల ప్రచారంలో పుత్తా సరళమ్మ, హరితారెడ్డి

పెండ్లిమర్రి, మే 5, ప్రభాతవార్త:



మండలంలోని కొత్తసంగటిపల్లె, చెర్లోపల్లె, పెండ్లిమర్రి పంచాయతీలో ఆదివారం ఎన్నికల ప్రచారంలో పుత్తా సరళమ్మ, పుత్తా హరితారెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు రానున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓట్లు వేసి చంద్రబాబునాయుడును గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షుడు గంగిరెడ్డి అంజలి, నాగమల్లారెడ్డి, అన్నమయ్య, టీడీపీ మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శిల్పారామంలో కళాతరంగిణి డ్యాన్స్ అదుర్స్




కడప కార్పొరేషన్, మే 5, ప్రభాతవార్త: శిల్పారామంలో కళా తరంగిని డ్యాన్స్ అకాడమీకి చెందిన చిన్నారులు తమ ప్రతిభతో ప్రేక్షకులను ఉర్రూతలూగించారు. ఆదివారం కడప శిల్ప కళావేదికపై ఆట విడుపులో భాగంగా నిషా మూవీ వేదికపై ఆట విడుపులో భాగంగా నిషా మూవీ ఆధ్వర్యంలో చిత్తూరుకు చెందిన కళా తరంగిణి డ్యాన్స్ అకాడమి బృందం శాస్త్రీయ సినీ నృత్యాలు ప్రదర్శించారు. ఈ కార్యక్రమాన్ని శిల్పారామం పరిపాలనాధికారి మునిరాజు పర్యవేక్షించారు.

# దేశాభివృద్ధిలో యువత కీలకం

## సెంట్రల్ ఆర్మీ పోలీస్ కమాండెర్ లోకేష్‌కుమార్



మదనపల్లె, మే 5 ప్రభాతవార్త :

దేశాభివృద్ధిలో యువతర పాత్ర కీలకమని సెంట్రల్ ఆర్మీ పోలీస్ కమాండర్ ఇన్స్‌పెక్టర్ లోకేష్‌కుమార్ తెలిపారు. పట్టణ సమీపంలోని పుంగనూరు రోడ్డులో గల ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో సెంట్రల్ ఆర్మీ పోలీస్ ఫోర్స్ ఆధ్వర్యంలో యువతకు నైపుణ్యంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన సహస్త్రసీమా బల్క్ ఎస్ఎస్‌బి, కంపెనీ కమాండర్ ఇన్స్‌పెక్టర్ లోకేష్‌కుమార్ మాట్లాడుతూ యువత అనేది నేర్చుకునే, సాధించే వయస్సు అన్నారు. యువతను క్రమశిక్షణతో మలచబడితే మంచి ఫలితాన్ని ఇస్తుందన్నారు. యువత చురుకుగా, సానుకూలంగా పాల్గొనడం వల్ల దేశానికి ఉజ్వల భవిష్యత్తు వస్తుందన్నారు. యవ్వనం అనేది అన్నింటిని సాధించేలా శక్తివంచమైన యుగం అన్నారు. కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎస్.రామలింగారెడ్డి మాట్లాడుతూ దేశానికి యువత వెన్నుముకలాంటిందన్నారు. యువతను సక్రమైన మార్గంలో నడిపిస్తే దేశానికి అన్ని రకాలుగా మేలు కలుగుతుందన్నారు.ఈ సమావేశంలో కళాశాల ప్రిన్సిపాల్ సతీష్‌బాబు పాల్గొన్నారు.

## సజావుగా పోస్టల్ బ్యాలెట్ పోలింగ్

## పోలింగ్ సరళిని పర్యవేక్షించిన ఆర్ఓ



మదనపల్లె, మే 5 ప్రభాతవార్త :

పట్టణంలోని బిటి కళాశాలలో ఆదివారం మదనపల్లె నియోజకవర్గానికి సంబంధించి పోస్టల్ బ్యాలెట్ ఎన్నికల పోలింగ్ సజావుగా జరిగింది. సాయంత్రం ఐదుగంటల వరకు జరిగిన పోలింగ్ సరళిలో 1906మంది ఉద్యోగులు తమ ఓటుహక్కును పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటుహక్కును వినియోగించుకొన్నారు. 72శాతం పోలింగ్ జరిగినట్లు తెలిపారు. పోలింగ్ విధానాన్ని ఎన్నికల అధికారి పర్యవేక్షించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఉద్యోగులు పోలింగ్‌కేంద్రాల వద్ద బారులుతీరి తమ ఓటుహక్కును వినియోగించుకొన్నారు. వైకాపా, టిడిపి, కాంగ్రెస్, ఇతర పార్టీలకు చెందిన స్వతంత్ర్య ఎమ్మెల్యే అభ్యర్థులు పోస్టల్ బ్యాలెట్‌లను పార్టీకి వేయాల్సిందిగా పోలింగ్ కేంద్రాల వెలుపల ఉద్యోగులను అభ్యర్థించారు. మూడురోజులు పాటు పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ జరగనున్నది. పోలింగ్ కేంద్రాల వద్ద గట్టి పోలీస్ బందోబస్తు నిర్వహించారు.

## పోస్టల్ బ్యాలెట్ కేంద్రం సందర్శించిన జిల్లా అదనపు ఎస్పీ



కమలాపురం, మే 5, ప్రభాతవార్త: జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ ఆదేశాల మేరకు ఆదివారం ఆదివారం కమలాపురం పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ కేంద్రాన్ని జిల్లా అదనపు ఎస్పీ (అడ్మిన్) లోసారి సుధాకర్ సందర్శించి భద్రతా ఏర్పాట్లను పరిశీలించి పోలీస్ అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీ, నియోజకవర్గ నోడల్ అధికారి సుదాకర్, సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ దేవకిరణ్, చెన్నూరు సీఐ పార్థసారధి, కమలాపురం ఎస్సై హృషికేశవరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## బద్వేలులో ప్రశాంతంగా పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్

## :75.43 శాతం పోలింగ్ నమోదు

బద్వేలు,మే 5 (ప్రభాతవార్త):




2024 ఎన్నికలలో భాగంగా ఆదివారం నియోజకవర్గ పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌ను స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ఇందులో భాగంగా మొత్తం 2247 మంది పోస్టల్ బ్యాలెట్ వేసేదుకు అవకాశం కల్పించగా1695మంది ఓటర్లు తమ ఓటుహక్కును వినియోగించు కున్నట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఆకుల వెంకటరమణ తెలిపారు. దీంతో75.43 శాతం ఓటింగ్ నమోదు అయినట్లు ఆయన తెలిపారు. ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటలవరకు పోలింగ్ ప్రక్రియ కొనసా గింది.అలాగే సోమవారం కూడా పోస్టల్ బ్యాలెట్ అవకాశం ఉంటుందని ఆయన తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టబందోబస్తు నిర్వహించారు.

## మజ్జిగ వితరణ

ప్రభాతవార్త :

రోజురోజుకు అధికమవుతున్న ఉష్ణోగ్రతలను దృష్టిలో ఉంచుకుని సోమవారం మల్టీస్పెషాలిటీ హాస్పిటల్ డాక్టర్ కోటా సుమన్, షుగర్‌వ్యాధి నిపుణురాలు డాక్టర్ వైవి.సరస్వతి కుటుంబ సభ్యుల సహకారంతోమైదుకూరులోని మంచినీటి చలివేంద్రం వద్ద సుమారు 400 కుపైగా మజ్జిగ వితరణ కార్యక్రమాన్ని ఆర్యవైశ్యవర్తక సంఘం కమిటి మెంబర్ జొన్నలగడ్డ సుధాకర్ , నేలపాటి గోవిందు చేతుల మీదుగా పలువురికి మజ్జిగ వితరణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. కోటా సుబ్బారావు, సతీమణి విజయలక్ష్మి, కుమారుడు సంజీవని హస్పిటల్ డాక్టర్‌కోట సుమన్ బద్వేలు ప్రాంతంలో నిరుపేద ప్రజలకు అనేకమందికి వైద్యసేవలనందిస్తూ సామాజిక సేవలలో కూడా వారుముందుకు వచ్చి సహాయ సహకారాలు అందించడం పట్ల వారికి శాలువా వేసి వారి సేవలను అభినందించారు. రాబోయే రోజులలోఇలాంటి సేవా కార్యక్రమాలు తాము నిరంతరాయంగా చేస్తూ తమ ఆసుపత్రి ద్వారా మెరుగైన సేవలను అందించేందుకుకృషిచేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో సంజీవని హాస్పిటల్ సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.



## వడదెబ్బకు వృద్ధుడు మృతి

కొండాపురం, మే 5, ప్రభాతవార్త : కొండాపురం మండల కేంద్రంలోని పాత కొండాపురం గ్రామానికి చెందినజొల్లు వెంకట లక్ష్మయ్య (75) ఆదివారం మధ్యాహ్నం మృతిచెందారు. గత రెండు రోజులుగా ఎండ వేడిమి తాళలేక ఆదివారం మధ్యాహ్నం మృతిచెందారు. ఈయనకు రాజకీయ నాయకులందరు సుపరిచితులు కావడంతో ఆయన భౌతికకాయాన్ని చూసి నివాళులర్పించారు. ఈయన మృతిచెందిన విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ రమేష్‌యాదవ్ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఈయనమృతి పార్టీకి తీరనిలోటు అని అన్నారు.



## వైకాపాతోనే రాష్ట్రాభివృద్ధి

కొండాపురం, మే 5, ప్రభాతవార్త : వైకాపాతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్సీ రమేష్‌యాదవ్ అన్నారు. కొండాపురం మండలంలోని బుక్కపట్నం, బొమ్మేపల్లె గ్రామాల్లో ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. జమ్మలమడుగు అభ్యర్థి మూలి సుధీర్‌రెడ్డి, కడప ఎంపీ అభ్యర్థి వైఎస్ అవినాష్‌రెడ్డిలను గెలిపించేందుకు ఫ్యాను గుర్తుకు ఓట్లు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పులివెందులలో 83శాతం పోస్టల్ బ్యాలెట్ - ఆర్వో వెంకటేశ్వర్లు

పులివెందుల రూరల్, మే 5, ప్రభాతవార్త :




పులివెందుల నియోజకవర్గ వ్యాప్తంగా ఆదివారం నిర్వహించిన పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ 83శాతంగా నమోదైందని ఎన్నికల రిటర్నింగ్ అధికారి వెంకటేశ్వర్లు తెలిపారు. 1835మందికి గాను 1534మంది పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకున్నారు. సోమవారం కూడా కొందరు ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.

## ఆకట్టుకున్న సాంస్కృతిక ప్రదర్శనలు

పులివెందుల రూరల్, మే 5, ప్రభాతవార్త :



పులివెందుల శిల్పారామంలో ఆదివారం సాయంత్రం నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. మదనపల్లెకు చెందిన సూర్య డ్యాన్స్ అకాడమీ చిన్నారులచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో నృత్య శిక్షకుడుసూర్య,పరిపాలనాధికారిసుధాకర్, సిబ్బంది పాల్గొన్నారు.

## సాయుధ బలగాలతో పోలీసు కవాతు

### - భయంలేకుండా ప్రతి ఒక్కరు ఓటు వేయాలి

వేంపల్లె, మే 5, ప్రభాతవార్త : జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ ఆదేశాల మేరకు ఆదివారం డీఎస్పీ వినోద్‌కుమార్ ఆదేశాల మేరకు వేంపల్లె సీఐ చాంద్‌బాషా ఆధ్వర్యంలో సాయుధ బలగాలతో పోలీసులు కవాతు నిర్వహించారు. 2024 సార్వత్రిక ఎన్నికల సందర్భంగా ఆదివారం మండలంలోని సమస్యాత్మక ప్రాంతాలైన అలవలపాడు, రామిరెడ్డిపల్లె, ముతుకూరు, వెలమవారిపల్లె, బక్కన్నగారిపల్లె గ్రామాల్లో, పట్టణంలోని ప్రధాన వీధుల్లో సాయుధ బలగాలతో ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ చాంద్‌బాషా మాట్లాడుతూ ప్రతి ఒక్కరు నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని తెలిపారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ప్రవీణ్‌కుమార్, ఆర్ఎస్సై చంద్రశేఖర్, సిబ్బంది పాల్గొన్నారు.

## ఫ్యాను గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీ ఇవ్వండి

వేంపల్లె, మే 5, ప్రభాతవార్త : సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు ఓట్లు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, ఎంపీ అభ్యర్థి వైఎస్ అవినాష్‌రెడ్డిలకు భారీ మెజార్టీ ఇవ్వాలని వైకాపా నాయకులు యువరాజ్‌రెడ్డి, శాసనమండలి డిప్యూటి మాజీ ఛైర్మన్ ఎస్‌వి సతీష్‌రెడ్డి, జడ్పీటీసీ సభ్యుడు రవికుమార్‌రెడ్డిలు పేర్కొన్నారు. ఆదివారం సాయంత్రం మండల కన్వీనరు చంద్ర ఓబుళరెడ్డి ఆధ్వర్యంలో వడ్డెవీధి, దేవాలయం వీధి, గాజులపేట, తదితర ప్రాంతాల్లో విడివిడిగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రాభివృద్ధి కోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అవసరం ఎంతైనా ఉందన్నారు. కావున మరొక్కసారి ఆయనను ఆదరించాలని కోరారు. ఫ్యాను గుర్తుకు ఓట్లు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గాయత్రి, జేసీఎస్ కన్వీనరు ఆర్.శ్రీను, షాదీఖానా ఛైర్మన్ షేక్షావలి, మైనింగ్ డైరెక్టరు సల్మా, ఎంపీటీసీలు కటిక చంద్ర, హబీబ్, మాజీ ఉప సర్పంచి మునీర్, నాయకులు దస్తగిరి, ఆర్ఎల్‌వి ప్రసాద్‌రెడ్డి, జిలాన్‌బాషా, చాను, అహమ్మద్, రామచంద్రారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటి ప్రచారం నిర్వహించిన సుగవాసి

ఆడుగడుగునా బ్రహ్మరథం పడుతున్న ప్రజలు

ఒంటిమిట్టమే5ప్రబాతవార్త: మండలంలోని కోత్తమాదవరంలో రాజంపేట టిడిపి ఆభ్యర్థి సుగవాసి బాల సుబ్రమణ్యం ఇంటింటి ప్రచార ంనిర్వహించారు. ఆదివారం మండలంలోనికొండమాచుపల్లి, కొత్తమాదవంలో ప్రచార ం నిర్వహించారు. ఈసందర్భంగా ప్రజలు ఆయనకు బ్రహ్మరథం పట్టినారు.ఈసందర్భంగా ఆయన కూటమి అభ్యర్దులను గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ ఆద్యక్షుడు గజ్జల నరసింహారెడ్డి, మండల ఇన్‌చార్జి శ్రీనివాసులు,

నాయకులు యస్‌వి రమణ, ఈశ్వరయ్య, బిబ్బిలిరాయుడు, వెంకటయ్య,రాందాసు, మండలంలోని టిడిపి , జనసేన, బిజెపి నాయకులు పాల్గోన్నారు.

## చిన్నమండెంలో ఏజాజ్‌ఖాన్ ఆధ్వర్యంలో టీడీపీ విస్తృత ప్రచారం

చిన్నమండెం, మే 5(ప్రభాతవార్త):



మండల కేంద్రంలో ఆదివారం ముంబై ఏజాజ్‌ఖాన్ ఆధ్వర్యంలో టీడీపీ పార్టీ విస్తృత ప్రచారం నిర్వహించారు. ఎన్నికల ప్రచారంలో టీడీపీకి ప్రజల్లో భారీ స్పందన కనిపించింది. రాయచోటి నియోజకవర్గం అసెంబ్లీ టీడీపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డికి ఓటు వేద్దాం మన రాయచోటిని అభివృద్ధి చేసుకుందామంటూ రాంప్రసాద్‌రెడ్డికి మద్దతుగా చిన్నమండెం మండల కేంద్రంలోని నాగిరెడ్డికాలనీ, మాలపల్లె, సాయినగర్‌లలో టీడీపీ నాయకుడు బొంబాయి ఏజాజ్‌ఖాన్ ఆధ్వర్యంలో ఇంటింటికీ వెళ్లి జోరుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీలు ఉమ్మడిగా ప్రవేశపెట్టిన మేనిఫెస్టోను ప్రజలకు వివరిస్తూ ప్రచారం చేశారు. పింఛన్లు 4 వేలు కుటుంబంలో ఎందరున్నా ప్రతి విద్యార్థికి సంవత్సరానికి రూ.15 వేలు, ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు ఫ్రీ, ఉచిత కుళాయి, ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం, రైతుకు ఏడాదికి రూ.20 వేలు పెట్టుబడి సాయం, మెగా డీఎస్సీ, పేదలకు 2 సెంట్ల స్థలం, 1 లక్ష పెళ్లి సహాయం, పండుగ కానుకలు తదితర ప్రజోపయోగా పథకాలపై ప్రజలు భారీగా స్పందించారు. టీడీపీకి ఓటు వేసి సొంత మండలానికి చెందిన అందరికీ అందుబాటులో ఉండే మంచి వ్యక్తి రాంప్రసాద్‌రెడ్డిని గెలిపించుకుందామంటూ స్వచ్ఛంధంగా ప్రచారంలో పాల్గొన్నారు. రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలంటే టీడీపీ అధికారంలోకి వచ్చి చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలని ఇంటింటికీ వెళ్లి ప్రచారం నిర్వహించారు. రాంప్రసాద్‌రెడ్డికే మా ఓటు అంటూ యువత స్వచ్ఛంధంగా ప్రచారంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, వందలాది మంది కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# 20 కుటుంబాలు టీడీపీలో చేరిక



రామాపురం, మే 5, ప్రభాతవార్త: మండలంలోని కల్పనాయుని చెరువు గ్రామంలోని గాలంగుండ్లపల్లెకు చెందిన 20 కుటుంబాలు వైసీపీని వీడి మాజీ ఎమ్మెల్యే గడికోట ద్వారకనాథ్‌రెడ్డి సమక్షంలో టీడీపీలో చేరారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే ద్వారకనాథ్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్క టీడీపీ కార్యకర్త తెదేపా విజయం కోసం కృషి చేయాలన్నారు. పార్టీలో చేరిన వారిలో పూసపాటి రామ సుబ్బయ్య, నాగేశ్వరరావు, వెంకట స్వామి, సురేంద్ర, రాజు, సుబ్బారావు, వెంకటేష్, సుబ్బయ్య, పూజలయ్య, వెంకటరమణ, రవీంద్ర, రామాంజి తదితరులు ఉన్నారు.

## ప్రతిపక్ష కూటమి మోసపూరిత మాటలు నమ్మకండి




కడప కార్పొరేషన్, మే 5, ప్రభాతవార్త: ఎన్నికల నేపథ్యంలో అటు బీజేపీ ముస్లిం రిజర్వేషన్లు, ఇటు పవన్ బీసీ రిజర్వేషన్లపై అనేక రకాలుగా మాట్లాడుతున్నారని టీటీడీ బోర్డు మెంబర్ యానాదయ్య అన్నారు. పొరపాటున కూటమి అధికారంలోకి వస్తే ఆయా వర్గాలు అనేక ఇబ్బందులు ఎదుర్కొనాల్సి వస్తుందన్నారు. రాష్ట్రంలో రిజర్వేషన్లు కొనసాగాలంటే జగన్ ప్రభుత్వం కొనసాగాలని తెలిపారు. ఆదివారం కడప వైకాపా కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. గత ఐదేల్లుగా రాష్ట్రంలో అన్ని వర్గాలను ప్రభుత్వంలో భాగస్వామ్యం చేసి ఆయా కులాలను అన్ని విధాలా ఆదుకోవడం జరిగిందన్నారు. రాష్ట్రంలోని 136 బీసీ కులాల వారికి 56 కార్పొరేషన్లు ఏర్పాటు చేయడంతో చట్ట సభల్లో అడుగు పెట్టని వడ్డెర, మత్స్యకారులకు కూడా రాజకీయంగా ప్రోత్సహిస్తూ వారికి శాసన మండలిలో అవకాశం కల్పించడం జరిగిందన్నారు. ప్రభుత్వం విద్యా సంస్థలను బలోపేతం చేసి పేద విద్యార్థులు అత్యున్నత స్థానాల్లో నిలిచేలా ప్రభుత్వం తగిన చర్యలు చేపట్టిందన్నారు. ఏపీ సీసీ అధ్యక్షురాలు వైఎస్.షర్మిల చేస్తున్న అసత్య ఆరోపణలను ఖండిస్తున్నామన్నారు. ఈ సమావేశంలో మార్కెట్ యార్డు డైరెక్టర్ బంగారు నాగయ్య యాదవ్ పాల్గొన్నారు.

## ప్రతిష్టాత్మకంగా పోస్టల్ బ్యాలెట్ పోలింగ్



పీలేరు,మే 05 ప్రభాతవార్త:

రాష్ట్రంలో శాసన సభ పార్లమెంటు స్థానాలకు ఎంతో ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న ఎంపీ, ఎమ్మెల్యేల ఎన్నికలకు సంబంధించిన వాటిలో భాగంగా పోస్టల్ బ్యాలెట్‌ఓటర్లు ఎన్నుకునేందకు రెండురోజులు ఆదివారం , సోమవారం ప్రభుత్వం సమయం కేటాయించారు. ఎన్నికల విదులలో పాల్గొంటున్న ప్రభుత్వ ఉద్యోగులు, ఇతర సంబంధిత అదికారులు, అనధికారులు, పీలేరు నియోజకవర్గ పరిధిలోని పోస్టల్ బ్యాలెట్ ఓటు ఉన్నప్రతి ఒక్కరు ఓటుహక్కును వినియోగించుకునేందుకు పీలేరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బారులు తీరి ఓటు హక్కు వినియోగించుకున్నారు. రెండు రోజుల్లో భాగంగా 5వ తేదీ ఆదివారం మొదటిరోజు సమయం ముగిసే సరికి 163-పీలేరు పోస్టల్ బ్యాలెట్ మొత్తం 2507 మంది ఉండగా అందులో ఆదివారం 1702 మంది వినియోగంచుకుని 67.8 శాతం ఓటర్లు నమోదు అయినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి జేసీ ఫర్హాన్ అహ్మద్‌ఖాన్ ఓ ప్రకటనలో తెలిపారు. ఏది ఏమైనప్పటికి పీలేరు నియోజకవర్గంలో జరుగుతున్న ఎన్నికలలో భాగంగా అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న బీజేపీ, తెదేపా,జనసేన కూటమి,వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థులు రాత్రింబవళ్లు కష్టపడటమే కాకుండా ఓటర్లను ఆకర్షించడమే కాకుండా ఎత్తులకు పై ఎత్తులు వేస్తున్న విషయం చూస్తే జరగబోయే ఎన్నికలు ఎంత రసవత్తరంగా ఉంటాయో ఊహించవచ్చు. అయితే ఓటర్లకు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా , చూడటంతో పాటు ఓటర్లకు కావాల్సిన సౌకర్యాలు కల్పించి పోలీసుల భద్రత మధ్య ఓటర్లు స్వేచ్ఛగా ఓటు వేసేందుకు ముందుకు వస్తుండటం గమనార్హం, ఏది ఏమైనప్పటికి పీలేరులో పోస్టల్ బ్యాలెట్ ఎన్నికలు మొదటి రోజు ముగియడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు.

## మాల మహానాడు ఆత్మీయ సమ్మేళనం జయప్రదం చేయండి

పీలేరు, మే 03 ప్రభాతవార్త:




సోమవారం మదనపల్లెలో జరుగు మాలమహానాడు ఆత్మీయ సమ్మేళనాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. స్థానిక మాలమహానాడు కార్యాలయంలో మండల అద్యక్షులు రవీంద్ర ఆధ్వర్యం లోసమావేశం నిర్వహించారు. ఈస ందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మల ధరణ్‌కుమార్ మాట్లాడుతూ మదనపల్లె పట్టణంలోని ఎంఎల్ఎల్ ఆసుపత్రి వద్ద గల ఫంక్షన్ హాల్‌లో జరుగు మాలమహానాడు ఆత్మీయ సమ్మేళనానికి మాలమహానాడు జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ యామల సుదర్శనం హాజరవుతారన్నారు.2024లో జరుగు సార్వత్రిక ఎన్నికల్లో మాలమహానాడు యొక్క భవిష్యత్ ప్రణాళిక కార్యాచరణ రూపొందిస్తారని తెలిపారు. ఉమ్మడి చిత్తూరు, అన్నమయ్య జిల్లాలలోగల మాలమహానాడు రాష్ట్ర జిల్లా మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు అంబేద్కర్ వాదులు, మేధావులు మాలమహానాడు వ్యవస్థాపకులు పీవి.రావ్ వారసులైన మాలలు అదిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో సుభాష్, జెట్టి మల్లికార్జున, బద్దె భాను ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

## తంబళ్ళపల్లె అభివృద్ధిచెందాలంటే టిడిపినిగెలిపించండి

పెద్దమండ్యం మే 5 ప్రభాతవార్త



తంబళ్ళపల్లె నియోజకవర్గం అభివృద్ధిచెందాలంటే టిడిపికూటమినిగెలిపించాలని పాలఏకరుల నాయకులు గంగిరెడ్డిపల్లెభాస్కర్‌నాయుడుఅన్నగారిపల్లె నాగేంద్రలు ఆదివారం సిద్దవరం పంచాయితీలోని గాజులపల్లె, మల్లయ్యగారిపల్లెల్లోఇంటింటి ప్రచారం నిర్వహించారు. రైతుబిడప్రజలకష్టాలు తెలిసినవ్యక్తి,నిరుపేద కుటుంబం నుండిఎదిగినవ్యక్తిసౌమ్యుడు,ప్రతిభావంతుడైన దాసరి పల్లె జయచంద్రారెడ్డిని గెలిపించాలనిప్రచారం నిర్వహి ంచారు.వైసీపిపాలనలో అభివృద్ధి చేయకపోగా అప్పులపాలు చేశారన్నారు. దౌర్జన్యాలు, దోపిడీలు, అరాచకలకే ప్రాదాన్యంఇచ్చారని వీరికి మళ్ళీఅవకాశం ఇస్లేరాష్ట్రాన్ని అమ్మేస్తారని మనల్నిబానిసలుగా చూస్తారన్నారు.ఎన్డీఏకూటమి పార్లమెంట్ అభ్యర్తిగా మాజిముఖ్యమంత్రి నల్లారి కిరణ్‌కుమారరెడ్డిని,కమలంగుర్తు శాసనసభ్యులుగా జయచంద్రారెడ్డిని సైకిల్‌గుర్తుపై ఓట్లువేసి గెలిపించాలని కోరారు.

## వండాడి గ్రామ పంచాయతీలో

## ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మండిపల్లి కుటుంబసభ్యులు



చిన్నమండెం, మే 5(ప్రభాతవార్త):

చిన్నమండెం మండలం వండాడి గ్రామ పంచాయతీలో మండిపల్లి కుటుంబసభ్యులు ఇంటింటి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. వండాడి గ్రామంలోని మోరగానిపల్లి, ఉప్పరపల్లె, వండాడి, ఎస్సీ కాలనీ, గుట్టకిందపల్లె, కాయలవాండ్లపల్లె, తూర్పుపల్లె, కదిరివాండ్లపల్లె, గాండ్లపల్లె గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి ప్రచారంలో మండిపల్లి హరితమ్మ, మండిపల్లి సౌమ్యారెడ్డిలు పాల్గొన్నారు పూలమాలలు, మంగళహారతులతో వారికి మహిళలు, గ్రామ ప్రజలు ఘనస్వాగతం పలికారు. రాబోయే ఎన్నికలలో సైకిల్ గుర్తుకు ఓటు వేసి రాయచోటి ఎంఎల్ఏ అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డిని అఖండ మెజార్టీతో గెలిపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు మండల నాయకులు, గ్రామ నాయకులు, కార్యకర్తలు, తెలుగుదేశం, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అన్నీ తామై అంత్యక్రియలు నిర్వహించిన మే ఐ హెల్ప్ యూ ఫౌండేషన్



ప్రొద్దుటూరు అర్బన్, మే 05, ప్రభాతవార్త: ప్రొద్దుటూరులో లక్షుమ్మ అనే మహిళా గవర్నమెంట్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ అనారోగ్యంతో మరణించగా అంతిమ సంస్కరణలు చేయడానికి బంధువులు ఎవరూ ముందుకురాకపోవడంతో హాస్పిటల్ సిబ్బంది మే ఐ హెల్ప్‌యూ ఫౌండేషన్ ఫౌండర్ మోరె లక్ష్మన్ రావుని సంప్రదించగా వారు వెంటనే స్పందించి ఆదివారం హిందూ స్మశాన వాటికలో హిందూ సంప్రదాయం ప్రకారంగా అంతిమ సంస్కరణలునిర్వహించారు. ఇటువంటి గొప్ప కార్యక్రమానికి చేయూత అందించిన ఫౌండేషన్ ఫౌండర్ మోరె లక్ష్మన్‌రావు, సీఈఐ మల్లికార్జున టౌన్ సెక్రటరీ నరేంద్రకుమార్, వల్లి, చంద్రశేఖర్, కృప అగ్ని షారూన్ ట్రస్ట్ సభ్యులు సుమన్‌బాబు, శ్రీరామ్‌లకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రొద్దుటూరులో 93.07 శాతం పోస్టల్ బ్యాలెట్ నమోదు



ప్రొద్దుటూరు, మే 05, ప్రభాతవార్త:

ప్రొద్దుటూరు నియోజకవర్గానికి సంబంధించి పీఓలు, ఏపీఓలు, ఓపీఓలు, ఇతర ఎన్నికల అధికారులకు నిర్వహించే పోస్టల్ బ్యాలెట్ ఓట్లను ఆదివారం స్థానిక అనిబిసెంట్ మున్సిపల్‌హైస్కూల్ నందు ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రంలో 2290కి గాను 2204 ఓట్లు పోలై 93.07శాతంగా నమోదైనట్లు ఎన్నికల అధికారి కౌసర భాను తెలిపారు. ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ కేంద్రం వద్ద పోలీసులు, సీఆర్పీఎఫ్‌బలగాలు గట్టి బందోబస్తు చర్యలు చేపట్టారు.

## ఫ్యాన్ గుర్తుకకు ఓటు వేసి శ్రీకాంత్‌రెడ్డిని గెలిపించండి - సుగవాసి ఈశ్వర్, శ్యాంప్రసాద్



రాయచోటి గ్రామీణ, మే 5, ప్రభాతవార్త: మాసాపేట కౌన్సిలర్ ఆధ్వర్యంలో గౌరవ శ్రీకాంత్‌రెడ్డి వైసీపీ ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కౌన్సిలర్లు సుగవాసి ఈశ్వర్‌ప్రసాద్, మాసాపేట వైసీపీ నాయకుడు సుగవాసి పద్మావతి, సుగవాసి శ్యాంకుమార్ మాదా భాస్కర్, తిరుమలశెట్టి సుబ్రమణ్యం, సుంకేసుల జావీద్ హుసేన్, దత్త ప్రసాద్, శ్రీధర్‌రెడ్డి, బాషా, మమ్మద్ అలీ, రమేష్, మల్లీ, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## హోం ఓటింగ్ సద్వినియోగం చేసుకోవాలి

ప్రొద్దుటూరు క్రైం, మే 5, ప్రభాతవార్త: జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టరు ఆదేశాల మేరకు ప్రొద్దుటూరు అసెంబ్లీ నియోజకవర్గంలో హోం ఓటింగ్‌కు సంబంధించి 16 టీంలు ఏర్పాటు చేసినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి కె.కౌసర్ తెలిపారు. సోమవారం జరిగే పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌ను సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు.

## సైకిల్ గుర్తుకు ఓటు వేసి రాంప్రసాద్‌రెడ్డిని గెలిపించాలి



సంబేపల్లె, మే 5, ప్రభాతవార్త: మార్చి 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓట్లు వేసి రాయచోటి నియోజకవర్గ అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డిని గెలిపించాలని శివారెడ్డి కుటుంబ సభ్యులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఆదివారం నాగిరెడ్డిగారిపల్లె గ్రామంలో పోతువాండ్లపల్లె, బండకాడపల్లి, హరిజనవాడ తదితర గ్రామాల్లో మాజీ మండలాధ్యక్షులు ఇంద్రావతమ్మ, కోడలు ప్రసూనా, కుమారుడు గోపీనాథ్‌రెడ్డి, మనవండ్లు యశ్వంత్, నిరజ్‌లు కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఎంపీ అభ్యర్థి నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డిని కమలం గుర్తుకు ఓట్లు వేసి కూటమిని అఖండ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. రాష్ట్రాభివృద్ధికి సీఎంగా చంద్రబాబునాయుడును గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు సుబ్బరాజు యాదవ్, భాస్కర్‌రెడ్డి, అమర్‌నాథ్‌రెడిన, మాసవల్లి తదితరులు పాల్గొన్నారు.

## గంగమ్మతల్లి వర్షాల కురుపించు తల్లి

లక్కిరెడ్డిపల్లె, మే 05, ప్రభాతవార్త:

మండలంలోని అనంతపూరం గ్రామంలో వెలసిన గంగమ్మతల్లికి ఆదివారం ఘనంగా భక్తులు గంగమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గంగమ్మ తల్లి వర్షాలు కురుపించాలని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి బోనాలు, పూజలు నిర్వహించారు. ఉదయం నుంచి జాతరలో జనం పోటెత్తారు క్యూలైన్లు కిక్కిరిచాయి, జాతర ప్రాంగణమంతా భక్తులతో కిటకిటలాడింది. చిరువ్యాపారులు , బెల్లపుచెరుకులు , గంగమ్మ జాతరలలో అనవాయితి గంగమ్మ జాతరలో భక్తులు ఇబ్బందులు పడకుండా చలువపందిళ్లు త్రాగు నీరు అన్ని ఏర్పాట్లు ఆలయ ప్రత్యేక అధికారి మారుతి ప్రసాద్ చేశారు. వచ్చిన భక్తులకు చేల్లు వంశాయులు అర్చకులు గంగరాజు యాదవ్ వచ్చిన భక్తులకు అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి వచ్చిన భక్తులకు దర్శన భాగ్యాన్ని కల్పించారు. అనంతరం వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో మారుతి ప్రసాద్ యాదవ్ ఆలయ సిబ్బంది మధుసూధన్ రెడ్డి భక్తులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన పోస్టల్ బ్యాలెట్ ఎన్నికలు,

మైదుకూరు మే 5, ప్రభాతవార్త :

మైదుకూరు నియోజకవర్గ పరిధిలోని పోస్టల్ బ్యాలెట్ ఎన్నికలు ఆదివారం మైదుకూరు జిల్లా పరిషత్ హైస్కూల్‌లో ప్రశాంతంగా ముగిశాయి. సాయంత్రం 6గంటలకు పోలింగ్ ముగిసే సమయానికి టీచర్లకు సంబందించిన ఓట్లు నియోజకవర్గం వారిగ 1335 ఓట్లు ఉండగా అందులో 1320 ఓట్లు పోలయినట్లు రిటర్నింగ్ ఆఫీసర్ చంద్ర మోహన్ తెలిపారు.

### కేంద్ర హోంమంత్రి అమిత్ షాకు చిత్రపటం బహుకరణ

ప్రొద్దుటూరు అర్బన్, మే 05, ప్రభాతవార్త: ధర్మవరం అసెంబ్లీ నియోజకవర్గం ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎన్డీఏ కూటమి అభ్యర్థి సత్య కుమార్ యాదవ్ గారి ఆధ్వర్యంలో ఆదివారం నాడు జరిగిన ప్రజాగళం సభకు ముఖ్య అతిధిగా విచ్చేసిన కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా ను ఆత్మీయంగా కలిసి, వారికి బీజేపి కడప జిల్లా అధికా ప్రతినిధి చిత్రపటం బహుకరించారు.



## అమల్ రెడ్డి ఆధ్వర్యంలో ఐటీ నిపుణుల ర్యాలీ



ప్రొద్దుటూరు, మే 05, ప్రభాతవార్త:

ప్రతి ఏటా జాబ్ క్యాలెండర్ అంటూ మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చి ఈ ఐదేళ్లు ఒక్క పరిశ్రమ గానీ, ఏ ఒక్క సంకేతిక రంగానికి సంబంధించిన కంపెనీ గానీ తీసుకొని రాకుండారాష్ట్రంలోని యువతను నిరుద్యోగుల్ని చేయడమే కాకుండా మట్కా, గుట్కా, గంజాయికి బానిసలుగా చేసి యువత భవితను నాశనం చేసిన వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి దుష్ట ప్రభుత్వాన్ని గద్దె దింపడానికి ప్రొద్దుటూరు నియోజకవర్గయువతరంగం, తెలుగుదేశం పార్టీ యువ నాయకులు మెట్టుపల్లె అమల్‌రెడ్డి నాయకత్వంలో బెంగుళూరు టీడీపీ ఫోరమ్, తెలుగు ప్రొఫెషనల్ వింగ్, ఐటీ నిపునులు, మరియు నిరుద్యోగ యువత ఆదివారం పట్టణంలో భారీర్యాలీ నిర్వహించి జాబు రావాలంటే బాబు రావాలని ఐటీ రంగం అభివృద్ధి చెందాలంటే తెలుగుదేశం పార్టీని గెలిపించాలని, నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలంటే నారా చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రిగాగెలిపించాలని, నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలంటే నారా చంద్రబాబునాయుడుని ముఖ్యమంత్రిగా గెలిపించాలని నినాదాలు చేస్తూ ప్రొద్దుటూరు అసెంబ్లీ నియోజకవర్గం నుండి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి నంద్యాలవరదరాజుల రెడ్డిని, కడప పార్లమెంట్ నియోజకవర్గం నుండి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి చదిపిరాళ్ల భూపేష్ సుబ్బరామిరెడ్డి సైకిల్ గుర్తుపై ప్రజలందరూ ఓట్లు వేసి వేయించి గెలిపించవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలోతెలుగుదేశం పార్టీ, జనసేన, బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా బోనాల పండుగ



ముద్దనూరు, మే 05, ప్రభాతవార్త: స్థానిక ఎస్విగిరి కాలనీలో ఆదివారం ఘనంగా బోనాల పండుగ జరిగింది. వివరాల్లోకి వెలితే దాదాపు 55సంవత్సరాల క్రితం శ్రీరామ దేవాలయం నిర్మాణం జరిగింది. ఆ దేవాలయం మళ్లీపునర్‌నిర్మాణం, విగ్రహ ప్రతిష్ట చేసి గురువారానికి 41వ రోజు కావడంతో కాలనీవాసులు ఆగమన శాస్త్ర నియమ నిబంధనలు పాటించి శుక్రవారం, శనివారం శాశ్వతంగా వడపప్పు, పానకాలు, అన్నదాన కార్యక్రమాలనునిర్వహించారు. శనివారం రాత్రి శ్రీ రామచంద్ర సమేత, లక్ష్మణ, ఆంజనేయ స్వామి, విగ్రహాల ఊరేగింపు ఘనంగా నిర్వహించారు. ఆదివారం కాలనీవాసులు గ్రామ దేవతలకు డప్పుల వాయిద్యాలతో బోనాలు మోస్తూగ్రామ దేవతలకు తమ భక్తిని చాటుకున్నారు.

## అభివృద్ధికి ఓటు వేయండి-ఎమ్మెల్యే రఘురామిరెడ్డి



చాపాడు, మే 05, ప్రభాతవార్త:

జగనన్న పాలనలో అభివృద్ధి జరిగిఉంటే ఫ్యాను గుర్తుకు ఓటు వేయాలని మైదుకూరు ఎమ్మెల్యే ఎస్.రఘురామిరెడ్డి తెలిపారు. ఆదివారం మండలంలోని కేతవరం, లక్ష్మీపేట గ్రామాల నందుఇంటింటి ఎన్నికల ప్రచారం ముమ్మరంగా నిర్వహించారు. ఈయన వెంట ఎమ్మెల్యే మనవడు నాగిరెడ్డి, సాకేత్‌రెడ్డి, ఎంపీపీ లక్ష్మయ్యతో పాటు పలు గ్రామాల వైకాపా నాయకులు పాల్గొన్నారు.

# అభ్యర్థులు...ఆరోగ్యం జాగ్రత్త...

## సమయానికి భోజనం తినకపోవడం-నిద్ర లేకుండా ప్రచారం



మదనపల్లె, మే 5 ప్రభాతవార్త :

సార్వత్రిక ఎన్నికల్లో పోటీ పడుతున్న అభ్యర్థులు ఆరోగ్యం జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఉంది. సమయానికి భోజనం తినకపోవడం, ఆరోగ్యానికి సరిపడ నిద్రలేకుండా ప్రచారంలో మమేకం అవుతుండడంతో అనారోగ్యంకు గురికావాల్సి వస్తొంది. అసలే ఎండలు తీవ్రంగా ఉండడంతో ఎంపి, ఎమ్మెల్యే స్థానాలకు పోటీ పడుతున్న అభ్యర్థులు అస్వస్థతకు గురయ్యే అవకాశం ఉంది. ఎక్కువ మంది అభ్యర్థులు 40ఏళ్ళకు పైబడి వయస్సున్నవారే పోటీలో ఉన్నారు. వీరిలో ఎక్కువ మందికి బిపి, షుగర్, ఇతర వ్యాధులు ఉండే అవకాశం ఉంది. ఉదయం నుంచి రాత్రి వరకు ప్రచారంలో మునిగితేలుతుండడంతో సమయానికి భోజనం చేయకపోవడం, రాత్రుల్లో ఆలస్యంగా నిద్రపోవడం జరుగుతోంది. ప్రతి నియోజకవర్గంలోని గ్రామాల్లో అభ్యర్థులు పర్యటించాల్సి ఉంది. అభ్యర్థుల నివాసాలకు దూరంగా గ్రామాలు ఉంటుండడంతో ప్రయాణం ఎక్కువగా చేయాల్సి వస్తొంది. మారుమూల గ్రామం నుండి ప్రచారం ముగించుకొని ఇంటికి వచ్చే సమయానికి అర్ధరాత్రి అవుతోంది. ఆ సమయంలో భోజనం చేసి నిద్రించినా వేకువజామునే లేవాల్సి ఉంది. దీనికి తోడు అభ్యర్థుల అనుచరులు, కార్యకర్తలు నివాసాల వద్దకు వచ్చి ప్రచారం త్వరగా ప్రారంభించాల్సిందిగా ఒత్తిడి తెస్తున్నారు. మామూలుగా ఉదయం టిఫన్, మధ్యాహ్నం భోజనం, రాత్రి డిన్నర్స్‌లను సకాలంలో చేయాల్సి ఉంది. నిద్ర కూడా కనీసం 5గంటలైనా విశ్రాంతి తీసుకోవాలి. ఇలా పాటించని అభ్యర్థులు అనారోగ్యంకు గురి అయ్యే అవకాశం ఉంది. ఎండలు తీవ్రంగా ఉండడంతో ప్రచారాన్ని ఎప్పుడు పడితే అప్పుడు చేయాల్సి ఉంది. ఎండవేడిమికి వడదెబ్బ కూడా వచ్చే అవకాశం ఉంది. ఆరోగ్యాన్ని పనంగా పెట్టి ప్రచారంలో పాల్గొంటే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఉంది. ఆరోగ్యం పట్ల అభ్యర్థులు జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంది.

## కలికిరి సర్పంచ్‌కు వడదెబ్బ

కలికిరి, మే 5, ప్రభాతవార్త: కలికిరి మేజర్ పంచాయతీ సర్పంచ్ రెడ్డివారి ప్రతాప్‌కుమార్‌రెడ్డి ఆదివారం వడదెబ్బకు గురై అస్వస్తతకు గురయ్యారు. గత కొద్ది రోజులుగా పీలేరు నియోజకవర్గం తెదేపా ఎమ్మెల్యే అభ్యర్థి నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి, రాజంపేట పార్లమెంట్ బీజేపీ ఎంపీ అభ్యర్థి నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి గెలుపు కోసం కలికిరి పంచాయతీ సర్పంచ్ మండలంలోని గ్రామాల్లో పర్యటిస్తూ వారి విజయానికి అహర్నిశలు కృషి చేస్తున్నారు. ఆదివారం పీలేరు మండలంలో కిశోర్‌కుమార్‌రెడ్డి పర్యటనలో ఆయన వెంట వెళ్లారు. ఆదివారం అధిక ఉష్ణోగ్రత నమోదు కావడం అందులో ఎండలో తిరగడంతో కలికిరి సర్పంచ్ వడదెబ్బకు గురయ్యారు. ఈయనను హుటాహుటిన కుటుంబ సభ్యులు కలికిరి ఆసుపత్రికి తరలించి అక్కడ ప్రథమ చికిత్స చేయించి మెరుగైన వైద్యం కోసం తిరుపతికి వెళ్లాలనడంతో వారు తిరుపతికి తీసుకెళ్లారు. సమాచారం తెలుసుకున్న పీలేరు నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి, ఎంపీ అభ్యర్థి నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డిలు సర్పంచ్‌ను పలకరించి ఆరోగ్య సమస్యపై కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. సర్పంచ్ ఆరోగ్యంపై వారు ప్రత్యేక దృష్టి పెట్టి వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకుంటున్నారు.

## 39, 26 డివిజన్లలో అమీర్‌బాబు ముమ్మర ప్రచారం

కడప వైద్యవిభాగం, మే 5, ప్రభాతవార్త: తెదేపా కూటమి అభ్యర్థి మాధవిరెడ్డి, భూపేష్‌రెడ్డిలను అఖండ మెజార్టీతో గెలిపించాలని కడప నియోజకవర్గ మాజీ ఇన్‌ఛార్జి తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షులు వి.ఎస్.అమీర్‌బాబు తెలిపారు. ఆదివారం ఆయన 39, 26 డివిజన్లలో ముమ్మరంగా ఎన్నికల ప్రచారంలో పాల్గొని చంద్రబాబునాయుడు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాల గురించి ప్రజలకు వివరించి వచ్చేఎన్నికల్లో తెదేపాను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు, కార్యకర్తలు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## పీసీసీ కార్యదర్శి చీకటి చార్లెస్ తెదేపాలో చేరిక



కడప వైద్యవిభాగం, మే 5, ప్రభాతవార్త: 2009 ఎన్నికల్లో రాజంపేట అసెంబ్లీకి బీఎస్పీ పార్టీ తరుపున పోటీ చేసిన చీకటి చార్లెస్ ఆ తరువాత మాజీ మంత్రి అహ్మదుల్లా మీద గౌరవంతో కాంగ్రెస్‌లో చేరారు. అనంతరం అప్పటి నుంచి ఇప్పటి వరకు కాంగ్రెస్ పార్టీ సేవాదల్ జిల్లా ఛైర్మన్‌గా రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ కార్యదర్శిగా సేవలందించారు. ఆయన తెదేపా ఉపాధ్యక్షుడు అమీర్‌బాబు నివాసం నందు తెదేపాలో చేరారు. చీకటి చార్లెస్ మాట్లాడుతూ చంద్రబాబునాయుడు సీఎం అయితేనే రాష్ట్రాభివృద్ధి జరుగుతుందన్నారు. కావునా వచ్చే ఎన్నికల్లో ఆయనను గెలిపించాలని కోరారు.

## వడ్డెరుల సహాయాన్ని మరిచిపోను : శ్రీనివాసరెడ్డి



కడప వైద్యవిభాగం, మే 5, ప్రభాతవార్త: ఈ ఎన్నికల్లో వడ్డెరలు నాకు అందించిన సహాయ సహకారాలను ఎప్పటికి మరిచిపోలేనని తెదేపా పొలిట్ బ్యూరో సభ్యుడు ఆర్.శ్రీనివాసరెడ్డి అన్నారు. వడ్డెరలను ఎస్టీ జాబితాలో చేర్చడమే కాకుండా వారి డిమాండ్లను తప్పక పరిష్కరిస్తామని ఆయన అన్నారు. అనంతరం వడ్డెరలు శ్రీనివాసరెడ్డి, మాధవిరెడ్డిలను సత్కరించి సన్మానించారు.

## బాబూ స్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ

### - టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి రాంప్రసాద్‌రెడ్డి అర్థాంగి హరిత రెడ్డి



రాయచోటి గ్రామీణ, మే 5, ప్రభాతవార్త: రాయచోటి మున్సిపాలిటీ పరిధిలోని తెదేపా ఎమ్మెల్యే అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి అర్థాంగి మండిపల్లి హరితారెడ్డి, సోదరి శ్రీలతారెడ్డి, విద్యారెడ్డి, రాయచోటి మున్సిపాలిటీ పరిధిలోని 28వ వార్డులో రాజంపేట పార్లమెంటరీ టీడీపీ అధికార ప్రతినిధి వతన్ నిసార్, సలీంల ఆధ్వర్యంలో ఎన్నికల ప్రపారంలోపాల్గొన్నారు. ఈసందర్భంగా వారు వచ్చే ఎన్నికల్లో తెదేపాను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. చంద్రబాబునాయుడు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహించుకోవాలి-డీఎస్పీ



దువ్వూరు, మే 05, ప్రభాతవార్త: ఈనెల 13వ తేదిన జరిగే సార్వత్రిక ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని మైదుకూరు డీఎస్పీ వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం స్థానిక పోలీస్‌స్టేషన్ ఆవరణంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు, గ్రామస్థాయి నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2014, 2019లో ఎటువంటి ఘర్షణలు లేకుండా మండలంలో ప్రశాంతంగా ఎన్నికలు జరిగాయని ఈ సారి కూడ అలాగే జరిగేందుకుపోలీస్ శాఖకు సహకారం ఇవ్వాలన్నారు. ఎప్పటికప్పుడు పోలీస్ శాఖ నిరంతరం గ్రామాలలో నిఘా ఉంటుందని ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తామని అన్నారు. ఎన్నికలలో ఎటువంటి ఘర్షణలకు పాల్పడితే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో రూరల్ సీఐ శ్రీనాథ్ రెడ్డి, ఎస్ఐ శ్రీనివాసులు పాల్గొన్నారు.

## దువ్వూరులో వైకాపా ఇంటింటి ప్రచారం



దువ్వూరు, మే 05, ప్రభాతవార్త: మండల కేంద్రమైన దువ్వూరులో కేసీకెనాల్ వైపు, కృష్టియన్ క్వార్టర్, ఇందిరమ్మ కాలనీలలో ఆదివారం దువ్వూరు వైకాపా నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సంధర్భంగానాయకులు ఓటర్లను కలుస్తూ వైఎస్ జగన్ అమలు చేసిన సంక్షేమ పథకాలను గురించి వివరించారు. ఎన్నికలలో ఎమ్మెల్యేగా ఎస్.రఘురామిరెడ్డిని, ఎంపీగా వైఎస్ అవినాష్ రెడ్డికి ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలోమండల వైకాపా కన్వీనర్ చిరాకీ బాష, బీసీ కన్వీనర్ హరికృష్ణ, మురళీ, నాగేంద్ర, ఎంపీటీసీ రఘు, తదితరులు పాల్గొన్నారు.

## ఖాజీపేట పోలీస్‌స్టేషన్ పరిధిలో కేంద్ర సాయుధ బలగాలతో పోలీసుల కవాతు



ఖాజీపేట, మే 05, ప్రభాతవార్త: జిల్లా ఎస్పీ సిద్ధార్ధ్ కౌశల్ ఆదేశాల మేరకు ఖాజీపేట పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఖాజీపేట సీఐ రామాంజులు ఆధ్వర్యంలో పోలీస్, సీఆర్పీఎఫ్ బలగాలతో

ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. క్రిటికల్ గ్రామాలైన దుంపలగట్టు, తుడుముల దిన్నె, మిదూ్తరు, ఏటూరు, త్రిపురవరం, కొమ్మలూరు గ్రామాలలో ఫ్లాగ్ మార్చ్ కొనసాగింది. ప్రశాంత వాతావరణంలో సార్వత్రిక ఎన్నికలు నిర్వహించడమేలక్ష్యంగా పోలీసులు సంకల్పించారు. ప్రజల్లో ఉన్న భయాందోళనను పోగొట్టి, రాజ్యాంగం ద్వారా సంక్రమించిన ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేలా ప్రశాంత వాతావరణం కల్పించడమే పోలీసుల ధ్యేయమని ప్రజల్లోభరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ఖాజీపేట సీఐ రామాంజులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# సూపర్ సిక్స్ పథకాలతో చంద్రబాబు సంక్షేమ పాలన



ప్రొద్దుటూరు, మే 05, ప్రభాతవార్త: సూపర్ సిక్స్ పథకాలతో చంద్రబాబు సంక్షేమ పాలన అందిస్తారని రానున్న సార్వత్రిక ఎన్నికలలో టిడిపిని ఆదరించాలని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి నంద్యాల వరదరాజుల రెడ్డి, కడప పార్లమెంట్అభ్యర్థి చదిపిరాళ్ల భూపేష్ రెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఆదివారం వారు మండలంలోని కొత్తపల్లె పంచాయతీ అమృతనగర్, సాయంత్రం రాజుపాళెం మండలం కొర్రపాడు గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సంధర్భంగావారు మాట్లాడుతూ టీడీపీ మేనిఫెస్టో మహిళకు, రైతులకు, యువతకు సంక్షేమం అందిస్తుందని వివరించారు. ప్రజలు గమనించి రానున్న సార్వత్రిక ఎన్నికలలో సైకిల్ గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యే, ఎంపీ కూటమి అభ్యర్థులనుగెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మల్లెల లింగారెడ్డి, కొత్తపల్లె సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి, మాజీ ఎంపీపీ నంద్యాల రాఘవరెడ్డి, బీసీ నాయకులు చల్లా రాజగోపాల్, మండల కన్వీనర్ బోడెలబాబుల్‌రెడ్డి, బసిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి, తేదేపా కడప పార్లమెంట్ సెక్రటరీ సిద్ధారెడ్డి నాగమునిరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మెన్ వీఎస్ ముక్తియార్, స్ధానిక నాయకులు, ఎంపీటీసీ సౌభాగ్యమ్మ, ఖదీర్, ప్రభావతి, రామాయణం,శ్రీనివాసులు, ఆటో శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం హయాంలోనే అభివృద్ధి

బాలసుబ్రమణ్యం, జగన్ రాజు, శ్రీనివాసరాజు విస్తృత ప్రచారం

రాజంపేట అర్బన్ మే5 ప్రభాతవార

రాజంపేట నియోజకవర్గం ఎక్కువగా తెలుగుదేశం హయాంలోనే అభివృద్ధికి నోచుకుందని ఆ పార్టీ అభ్యర్థి బాలసుబ్రమణ్యం అన్నారు. ఆదివారం ఆయన పార్టీ జిల్లా అధ్యక్షుడు జగన్మోహన్ రాజు, జనసేన పార్టీ పార్లమెంట్ సమన్వయకర్త శ్రీనివాసరాజు తో కలిసి శ్రీనివాసరాజు తో కలిసిమునక్కయాల పల్లె, పెద్ద కారం పల్లె ,పెద్దకారంపల్లి గ్రామాలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అలాగే రాజంపేట పట్టణం పట్నం తుమ్మల అగ్రహారంలో బాలసుబ్రమణ్యం ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు .మరోవైపు నందలూరు మండలంలో పార్టీ సీనియర్ నేత ఎద్దుల సుబ్బరాయుడు,మేడా విజయ శేఖర్ రెడ్డి ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. సుండుపల్లె మండలంలో పార్టీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి సుగవాసి ప్రసాద్ బాబు ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. రాజంపేట పట్నం మన్నూరు లో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శులు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి డాక్ డాక్టర్ సుధాకర్,ఇదిమడకల కుమార్,జిలానీ తదితరులు ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు.



స్ట్రీట్ కార్నర్ సభల్లో బిజెపి రాజంపేట పట్టణం మారుతిప్రసన్న లాడ్జి వద్ద బీజేపీ స్ట్రీట్ కార్నర్ మీటింగ్ సమ్మెట నరేంద్ర రాజు ఆద్వర్యం లో నిర్వహించారు. రాబోయే ఎన్నికల్లో కమలం గుర్తుకు ఓటు వేసి రాజంపేట పార్లమెంటు అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి , అసెంబ్లీ అభ్యర్థి రాజంపేట అసెంబ్లీ అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యం సైకిల్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించి ఇప్పుడు ఉన్న ఈ ప్రభుత్వాన్ని సాగనంపాలని పిలుపునిచారు. ఈ కార్యక్రమంలోజిల్లాప్రధానకార్యదర్శికృష్ణ యాదవ్, జిల్లా కార్యాదర్శి సమ్మెట నరేంద్ర రాజు మాజీ పట్టన అధ్యక్షులు బవిరిశెట్టి చిన్నరెడ్డయ్య, పట్టన జనరల్ సెక్రటరీ వెంకట రమణ, మాజీ మండల అధ్యక్షురాలు ప్రభావతి, తోట నాగేశ్వర్ రావు, తదితర కార్యకర్తలు స్ట్రీట్ కార్నర్లో పాల్గొన్నారు.

# వైసీపీ ప్రవాస భారతీయులచే వైసిపి పార్టీకి ప్రచారం




రైల్వే కోడూరు మే 5 ప్రభాతవార్త.

రైల్వేకోడూరు పట్టణంలోని చిట్వేల్ రోడ్డు నందు ఎన్ఆర్ఐల ప్రచారాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగనన్న ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల అమలు కార్యక్రమాన్ని ఇంటింటికి ప్రచారాన్ని నిర్వహిస్తున్నామని వారు అన్నారు. ముఖ్యంగా వందల మంది కువైట్ నుండి రైల్వే కోడూరు కు వచ్చి వైసీపీ తరఫున ప్రచారాన్ని నిర్వహిస్తున్నామని అన్నారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిగా చేసుకునేందుకు ప్రచారాన్ని నిర్వహిస్తున్నామని అన్నారు. ఎర్రటి ఎండను సైతం లెక్కచేయకుండా ప్రచారాన్ని ఐదు మండలాల్లో చేస్తున్నామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇలియాస్ ముమ్మడి బాలిరెడ్డి ,నాయిని మహేశ్వర్ రెడ్డి, రమణ యాదవ్, ఓ ఎందిన నాగరాజు, కళ్యాణ్, సురేష్ రెడ్డి, గంగిరెడ్డి హనుమంత రెడ్డి, హుస్సేన్ గబ్బర్, అప్సర అలీ , వజ్ర శేఖర్ రెడ్డి, పాపిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అమృతనగర్‌లో టీడీపీలో చేరికల వల్ల మరింత బలోపేతం అయిందిఎంపీ అభ్యర్థి భూపేష్ రెడ్డి

ప్రొద్దుటూరు అర్బన్, మే 05, ప్రభాతవార్త:

పార్టీలో చేరికలతో అమృతనగర్‌లో టిడిపి మరింత బలోపేతం అయిందని టీడీపీ కడప ఎంపీ అభ్యర్థి చదిపిరాళ్ల భూపేష్ సుబ్బరామిరెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని అమృతనగర్‌లోఆయన, మాజీ ఎంపీపీ నంద్యాల రాఘవరెడ్డి ఆధ్వర్యంలో ప్రొద్దుటూరు తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్ధి నంద్యాల వరదరాజుల రెడ్డికి మద్దతుగా స్ధానిక పంచాయతీ సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి సమక్షంలో షేక్ బాబావల్లి, తనఅనుచరులు దాదాపు 150కుటుంబాలు వైసీపీ నుండి తెలుగుదేశం పార్టీలో చేరారు. వారందరికి టీడీపీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో షేక్ ఖాదర్‌బాషా, షేక్ నూర్‌బాషా(గోర), షేక్ ఫయాజ్,సాయి, కిశోర్, అజీజ్, చరణ్, షారూక్, షేక్ మున్నా, బాబా, సలీం, షేక్ సద్దాం, పవన్, కమాల్, హుస్సేన్ పీర్, షేక్ ఇస్మాయిలు, చిన్నరెడ్డి, ప్యారీజాన్, రసూల్‌బి, షేక్ గౌసియా, మహబుబ్ చాన్, నూర్జహాన్, లక్ష్మి, సుబ్బమ్మ,నాగమ్మ తదితరులు ఉన్నారు. వారంతా టిడిపి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థుల గెలుపుకు కృషి చేస్తామని వివరించారు. ఎంపీ అభ్యర్థి భూపేష్ సుబ్బరామిరెడ్డి మాట్లాడుతూ టీడీపీ సూపర్ సిక్స్ పథకాలు తమ విజయావకాశాలనుపెంచాయని, దీంతో ప్రజలు పార్టీలో చేరుతున్నారని వివరించారు. వీరందరికి పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మల్లెల లింగారెడ్డి, మండల కన్వీనర్ బోడెల బాబుల్‌రెడ్డి, మాజీ మున్సిపల్‌చైర్మెన్ వీఎస్ ముక్తియార్, మున్సిపల్ మాజీ వైస్‌చైర్మెన్ జబీవుల్లా పాల్గొన్నారు.



# పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌ను పరిశీలించిన పుత్తా కృష్ణచైతన్యరెడ్డి



కమలాపురం, మే 5, ప్రభాతవార్త: కమలాపురం బాలికల ఉన్నత పాఠశాలలో జరుగుతున్న పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ సరళిని ఆదివారం టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థిపుత్తా కృష్ణచైతన్యరెడ్డి పరిశీలించారు. నియోజకవర్గ పరిధిలోని పోస్టల్ బ్యాలెట్‌లు మొత్తం 1199 గాను పోలైన ఓట్లు 1024. 98% పోలింగ్ నమోదైంది. పుత్తా కృష్ణచైతన్యరెడ్డి వెంట టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో ప్రశాంతంగా పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియ

- జిల్లాలోని అన్ని నియోజకవర్గాల ఓటరు ఫెసిలిటేషన్ కేంద్రాలలో పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకున్న ఎన్నికల విధుల ఉద్యోగులు, సిబ్బంది
- ఈనెల 6వ తేదీ సోమవారం నిర్వహిస్తున్న పోస్టల్ బ్యాలెట్ సదుపాయాన్ని కూడా సద్వినియోగం చేసుకోవాలి
- కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి యం. అభిషిక్త్ కిషోర్

రాయచోటి మే 5, ప్రభాతవార్త:

అన్నమయ్య జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలో మరియు జిల్లా ఫెసిలిటేషన్ కేంద్రంలో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో కొనసాగిందని కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి యం. అభిషిక్త్ కిషోర్ తెలిపారు. ఆదివారం పీలేరు జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసిన పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ కేంద్రంలో జరుగుతున్న ఓటింగ్ సరళిని కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ఆకస్మికంగా తనిఖీ చేసి పరిశీలించారు. పీలేరు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్ ఫెసిలిటేషన్ కేంద్రంలో పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ నిమిత్తం చేసిన ఏర్పాట్లు, పోలింగ్ ప్రక్రియ జరుగుతున్న తీరును కలెక్టరు, జిల్లా ఎన్నికల అధికారికి వివరించారు. ఫెసిలిటేషన్ కేంద్రంలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఓటింగ్ లో పాల్గొనే ఉద్యోగులకు, సిబ్బందికి ఇబ్బందులు లేకుండా ప్రశాంతంగా ఓటింగ్ చేసేలా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అక్కడి అధికారులను కలెక్టర్ ఆదేశించారు. సార్వత్రిక ఎన్నికల విధుల్లో పాల్గొనే పోలీసు సిబ్బంది అత్యవసర సేవలు అందించేవారు ఈనెల 6వ తేదీ సోమవారం నిర్వహిస్తున్న పోస్టల్ బ్యాలెట్ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎన్నికల విధుల్లో పాల్గొంటూ పోస్టల్ బ్యాలెట్ కోసం దరఖాస్తు చేసుకున్న జిల్లాలో ఓటు హక్కు కలిగిన వారందరూ ఆయా నియోజకవర్గాలలోని ఫెసిలిటేషన్ కేంద్రాలలో, అలాగే ఇతర జిల్లాలో ఓటు హక్కు కలిగిన వారు జిల్లా కేంద్రంలోని స్థాయి ఫెసిలిటేషన్ కేంద్రంలో పోస్టల్ బ్యాలెట్ ను వినియోగించుకోవాలని, ప్రశాంతంగా ఓటింగ్ ప్రక్రియ జరిగేలా అందరూ సహకరించాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి పేర్కొన్నారు.



# 6, 7వ తేదీల్లో అన్ని నియోజకవర్గాల్లో హోమ్ ఓటింగ్

లి రాజకీయ పార్టీ ప్రతినిధుల సమావేశంలో జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వి.విజయ్

కడప,మే 5, ప్రభాతవార్త:: 6న పోలీస్ పర్సనల్స్, ఎసెన్సియల్ సర్వీస్ ఓటర్లకు పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ సదుపాయంతో పాటు.. 6,7వ తేదీల్లో హోమ్ ఓటింగ్ ప్రక్రియను కూడా చేపట్టడం జరుగుతుందని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు రాజకీయ పార్టీల ప్రతినిధులకు తెలియజేశారు.ఆదివారం కలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాలులో.. సాధారణ ఎన్నికల దృష్ట్యా.. ఎన్నికల ప్రవర్తనా నియమావళిపై డిఆర్వో గంగాధర్ గౌడ్ తో కలిసి.. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సార్వత్రిక ఎన్నికల విధుల్లో పాల్గొనే వారికోసం పోస్టల్ బ్యాలెట్ సదుపాయాన్ని కల్పించడం జరిగిందన్నారు. జిల్లా వ్యాప్తంగా అన్ని అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రాల్లో పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఉదయం 7 గం ?? నుండి సాయంత్రం 5 గం?? లోపు పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా ఏర్పాట్లు చేశామన్నారు. పోస్టల్ బ్యాలెట్ సదుపాయాన్ని వినియోగించుకునే ఓటర్లు.. ఈ నెల 13వ తేదీ పోలింగ్ రోజున ఓటు వేయడానికి అనర్హులన్నారు.ఈ నెల 5వ తేదీన ఎన్నికల విధుల్లో పాల్గొనే పివో, ఏపివో, ఓపివో, ఎంఓ లు ఆయా నియోజకవర్గాల పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్లలో ఓటు హక్కును వినియోగించుకున్నారన్నారు. అలాగే.. 6వ తేదీన పోలీసు పర్సనల్స్, అత్యవసర సేవలందించేవారు, ఇతర ప్రత్యేక విభాగాల్లో ఎన్నికల విధులు నిర్వర్తించే వారికి ఆయా నియోజకవర్గ ఆర్వో ఫెసిలిటేషన్ సెంటర్లలో పోస్టల్ బ్యాలెట్ అవకాశాన్ని కల్పించడం జరిగిందన్నారు. మరోవైపు 6,7వ తేదీల్లో హోమ్ ఓటింగ్ ప్రక్రియను కూడా చేపట్టడం జరిగిందన్నారు.వచ్చే బుధవారం ఉ?? 10.30 లకు నిర్వహించే పొలిటికల్ ప్రతినిధుల సమావేశానికి జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్ హాజరవుతున్నారని.. ఏవైనా సమస్యలు ఉంటే తెలియజేయవచ్చన్నారు. అలాగే శుక్రవారం ఉ?? 10.30 లకు, శనివారం సా?? 4.00 గంటలకు పొలిటికల్ ప్రతినిధుల సమావేశం నిర్వహిస్తామన్నారు.ఎంసిసి అమలులో భాగంగా... , ఫ్లయింగ్ స్క్వాడ్, వీడియో వ్యూయింగ్ టీం, ఎక్స్పెండేచర్డెచర్ మానిటరింగ్ తదితర టీములు జిల్లా వ్యాప్తంగా పర్యవేక్షిస్తున్నాయన్నారు. అలాగే.. షాడో అబ్జర్వేషన్ కూడా 24/7 నిరంతర నిఘా నిర్వహించడం జరుగుతుందన్నారు. సీజర్ మేనేజ్మెంట్ సిస్టమ్ అంతా పారదర్శకంగా జరుగుతుందన్నారు. జిల్లాలోని మొత్తం 2035 పోలింగ్ స్టేషన్ల వద్ద పోలీసులతో పాటు ఎన్. సి.సి., స్కౌట్ గైడ్ ల సేవలను వినియోగించడం జరుగుతుందన్నారు. గుర్తించిన క్రిటికల్, వల్నరబుల్ పోలింగ్ స్టేషన్లలో ప్రత్యేక ఫోర్స్ భద్రతతో పాటు.. వెబ్ క్యాస్టింగ్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఓటింగ్ రోజుకు 48 గంటల ముందు నుండి.సైలెన్స్. పీరియడ్



ప్రారంభం అవుతుందన్నారు.ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపథ్యంలో సచివాలయ వలంటీర్ల సేవలను ఎక్కడ వినియోగించడం లేదన్నారు. జిల్లా వ్యాప్తంగా మొత్తం 16,39,066 మంది ఓటర్లు ఉండగా.. మొత్తం 1963 పోలింగ్ స్టేషన్ల పరిధిలో ఇప్పటికీ 11,01,602 (67.2 %) మంది ఓటర్లకు ఓటరు స్లిప్పులను పంపిణీ చేయడం జరిగిందన్నారు. సుమారు 3.61 లక్షల మందికి ఓటరు గైడ్స్ కుడా పంపిణీ చేశామన్నారు. మొత్తం ఎన్నికల సంసిద్ధతకు సంబందించిన అన్ని పనులను మే నెల 10వ తేదీ నాటికి పరిసమాప్తం చేయడం జరుగుతుందన్నారు. ఎన్నికల ప్రచారంకు సంబంధించి రాజకీయ పార్టీలు, పోటీచేసే అభ్యర్థులు, పార్టీ ప్రతినిధులు.. ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా, సోషల్ మీడియాలో ప్రచార ప్రకటనలు, బహిరంగ ప్రచారంకు ఉపయోగించే అనౌన్స్మెంట్, బ్యానర్లు, పోస్టర్లు, కరపత్రాలు.. వంటి ప్రచార కార్యక్రమాలను నిర్వహించాలంటే మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ (ఎం.సి.ఎం.సి.) నుండి ముందస్తు అనుమతులు తీసుకోవాల్సివుందన్నారు. ఓటింగ్ సమయంలో రాజకీయ పార్టీల తరపున పోలింగ్ కేంద్రంలో హాజరయ్యే ఏజెంట్లు గానీ, పార్టీ తరపు లేదా ఎవరైనా సరే.. ఏవిఎంలను డిస్టర్బ్ చేసే చర్యలకు పాల్పడితే.. చట్టపరమైన శిక్షకు గరవ్వడమే కాకుండా రాజకీయ భవిష్యత్తును శాస్వితంగా రద్దు చేయడం జరుగుతుందన్నారు.

# ఎన్నికల విధులలో ఉండి ఫారం - 12 సమర్పించలేకపోయిన వారికి మరో అవకాశం....

ఈనెల 7 మరియు 8 తారీకులలో పోస్టల్ బ్యాలెట్ కు మరో అవకాశం....

....జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్ కిషోర్



రాయచోటి, మే 5, ప్రభాతవార్త:

ఏ పరిస్థితులలోనైనా ఎన్నికల విధులలో ఉండి ఫారం 12ను సమర్పించలేకపోయిన వారికి ఈనెల 7 మరియు 8 తారీకులలో పోస్టల్ బ్యాలెట్ కు మరో అవకాశాన్ని ఇస్తున్నట్లుగా జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్ కిషోర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎన్నికల విధులలో ఉన్న ప్రతి ఒక్క ఉద్యోగికి పోస్టల్ బ్యాలెట్ అవకాశాన్ని కల్పిస్తామని తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ.... రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు ఎన్నికల విధులలో ఉండి మే 01 వ తారీకు కంటే ముందు ఫారం 12ను సమర్పించలేకపోయిన వారికి మరోసారి పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని అందిస్తున్నట్లుగా తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకునే విధానంఅన్నమయ్య జిల్లాలో ఓటు హక్కు కలిగిన ఉద్యోగులు....అన్నమయ్య జిల్లాలో ఓటు హక్కు కలిగి ఎన్నికల విధులలో ఉన్న ఉద్యోగులు, ఈ నెల 7 మరియు 8 తారీకులలో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు జిల్లాలోని వారి స్థానిక నియోజకవర్గంలో ఏర్పాటుచేసిన ఫెసిలిటేషన్ కేంద్రాలలో ఫారం 12 తో పాటు అపాయింట్మెంట్ ఆర్డర్ ను, ఆర్వోకు సమర్పించాలి.ఇతర జిల్లాలలో ఓటు హక్కు కలిగిన ఉద్యోగులు...ఇతర జిల్లాలలో ఓటు హక్కు కలిగి అన్నమయ్య జిల్లాలో ఎన్నికల విధులలో ఉన్నవారు ప్రత్యేక సాధారణ సెలవులు పొంది, ఈ నెల 7 మరియు 8 తారీకులలో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు వారి సొంత జిల్లాలోని స్థానిక నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ కేంద్రానికి వెళ్లి ఫారం 12 తో పాటు అపాయింట్మెంట్ ఆర్డర్ ను ఆరోకు సమర్పించాలి. అనంతరం.... ఫారం 12 మరియు అపాయింట్మెంట్ ఆర్డర్ ను ఆర్వో పరిశీలించి గతంలో పోస్టల్ బ్యాలెట్ ఇవ్వలేదు అని ధ్రువీకరించుకొని ఆ ఉద్యోగికి పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకొనే అవకాశాన్ని కల్పిస్తారు. పోస్టల్ బ్యాలెట్ నిమిత్తం తీసుకురావాల్సిన పత్రాలు1. నింపిన ఫారం - 122. ఎన్నికల విధుల అపాయింట్మెంట్ ఆర్డర్3. ఓటరు ఐడి (ఎపిక్) కార్డు4. ఆధార్ కార్డుఎన్నికల విధులలో పాల్గొన్న ప్రతి ఒక్క ఉద్యోగికి పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని అందిస్తామని జిల్లా ఎన్నికల అధికారి ఈ ప్రకటనలో తెలిపారు.

# కోడ్ అమలు నుండి ఇప్పటి వరకు...
# 763 ఫిర్యాదులకు 759 పరిష్కారం

రూ.3,93,73,465 ల నగదు, రూ.7,72,40,152 ల విలువైన లిక్కర్, ఇతర వస్తువుల సీజ్

కడప, మే 5, ప్రభాతవార్త:జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనపై.. మొత్తం 763 ఫిర్యాదులు అందగా.. 759 ఫిర్యాదులకు పరిష్కారం అందించామని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనలపై వేర్వేరు ఫిర్యాదు వేదికల ద్వారా అందిన ఫిర్యాదులపై జిల్లా ఎన్నికల అధికారి ఆధ్వర్యంలో చర్యలు తీసుకోవడం జరుగుతోంది. అందులో భాగంగా.. 05-05-2024 (ఆదివారం) మధ్యాహ్నం 2 గంటలకు.. జిల్లా కలెక్టరేట్ లోని జిల్లా ఇంటిగ్రేటెడ్ కమాండ్ సెంటర్.. ఫిర్యాదుల పరిష్కార నివేదికను విడుదల చేయడం జరిగింది. మొత్తం 763 ఫిర్యాదులు అందగా.. 759 ఫిర్యాదులను పరిష్కరించడం జరిగింది. 4 ప్రోగ్రెస్ లో ఉన్నాయి.

సి.విజిల్ ద్వారా మొత్తం 472 కేసులు నమోదు కాగా అందులో 292 నిజనిర్ధారణ కాగా, 180 నిరాధారమైనవిగా గుర్తించడమైనది.ఎఫ్.ఎస్.టి., ఎస్.ఎస్.టి., పోలీసు ఎన్ఫోర్స్మెంట్ టీమ్స్ ద్వారా చేపట్టిన సీజర్ మేనేజ్మెంట్ ప్రక్రియ ద్వారా కోడ్ అమలులోకి వచ్చినప్పటి నుండి ఇప్పటి (05-05-2024)వరకు.. జిల్లా వ్యాప్తంగా రూ.3,93,73,465 ల మేర నగదు, రూ.7,72,40,152 ల విలువైన లిక్కర్, ఇతర వస్తువులను సీజ్ చేయడం జరిగింది. అలాగే 1,256 ఎఫ్.ఐ.ఆర్. కేసులు నమోదు చేయడం జరిగింది.